తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4
సంచిక : 31
పేజీలు - 8
వెల- రూ 5:00
prajamantalu.com

# ప్రజా మంటలు

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం
20, జూన్-2023

### ఉస్మానియా వైద్య కళాశాలలో హరితహారం



Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# కాళేశ్వరంతో పాటే పాలమూరు ప్రాజెక్టు పూర్తయ్యేది



రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో తుమ్మలూరులో హరితోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఎం కెసిఆర్ పాల్గొన్నారు. తుమ్మలూరు అర్బన్ ఫారెస్ట్‌లో సిఎం కెసిఆర్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తుమ్మలూరుకు కోటి రూపాయలు కమ్యూనిటీ హాలుకు మంజూరు చేశామన్నారు. జల్‌పల్లి, తుక్కుగూడకు చెరో రూ.25 కోట్లు ఇస్తున్నామని, బడంగ్‌పేట పురపాలికకు రూ.50 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. త్వరలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, వికారాబాద్‌లో నీటి కష్టాలు తీరుతాయని హామీ ఇచ్చారు.


- కాంగ్రెస్ నేతలు కోర్టుకు వెళ్లడంతోనే ఆలస్యం
- జంటజలాశయాలకు గోదావరి జలాల తరలింపు
- త్వరగా ప్రాజెక్టులను పూర్తి చేయించే బాధ్యత నాదే
- తుమ్ములూరు హరిత సభలో సిఎం కెసిఆర్

హైదరాబాద్,జూన్19(ప్రజామంటలు) : కాళేశ్వరంతో పాటే పాలమూరు ప్రాజెక్టు కూడా ఇప్పటికే పూర్తయ్యేదని, కాంగ్రెస్ నేతలు కోర్టుకు వెళ్లడంతోనే పాలమూరు ప్రాజెక్టు ఆలస్యమైందని ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలిపారు. ప్రజలకు సాగు, తాగునీరు ఇస్తుంటే అడ్డుకోవడం దారుణమైన విషయమన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో తుమ్మలూరులో హరితోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఎం కెసిఆర్ పాల్గొన్నారు. తుమ్మలూరు అర్బన్ ఫారెస్ట్‌లో సిఎం కెసిఆర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తుమ్మలూరుకు కోటి రూపాయలు కమ్యూనిటీ హాలుకు మంజూరు చేశామన్నారు. జల్‌పల్లి, తుక్కుగూడకు చెరో రూ. 25 కోట్లు ఇస్తున్నామని, బడంగ్‌పేట పురపాలికకు రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. త్వరలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, వికారాబాద్‌లో నీటి కష్టాలు తీరుతాయని హామీ ఇచ్చారు. గోదావరి నీళ్లను గండిపేట, హిమాయత్ సాగర్ వరకు లింక్ చేస్తామని, చేవెళ్ల ప్రాంతానికి రాబోయే కొద్ది రోజుల్లోనే నీళ్లందిస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. ఒకప్పుడు వంద పీట్లు వేసినా నీళ్లు రాని పరిస్థితి ఉండేదని, శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలు వేస్తామని, కందుకూరు వరకు మెట్రో పొడగించేందుకు ప్రయత్నిస్తామన్నారు. వానలు వాపసు రావలె? కోతులు వాపసు పోవాలె అనే పాట రాశానని కెసిఆర్ గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్న పుణ్యాత్ములు కాంగ్రెస్ నేతలు అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. ఎండిపోయిన గడ్డకు నాలుగు నీళ్ల చుక్కలు తెచ్చుకుందామంటే కాంగ్రెస్ నాయకులు సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి ఆపుతున్నారని కేసీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుమ్మలూరులో నిర్వహించిన 9వ విడత హరితహారం కార్యక్రమంలో కేసీఆర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ కొద్దిగా పచ్చబడిందని కేసీఆర్ అన్నారు. 8 ఏండ్ల నుంచి పట్టుబట్టి జట్టుకట్టి బీడు వారిపోయినా తెలంగాణను ఒక తొవ్వకు తెచ్చుకుంటున్నాం. వడ్లు పండించడంలో 2014లో మనం 15,16వ స్థానంలో ఉన్నాం. ఇవాళ దేశంలో అతి ఎక్కువ వడ్లు పండించిన రాష్ట్రం తెలంగాణ అని పత్రికల్లో వచ్చింది. ఇలా అనేక రంగాల్లో నంబర్‌వన్‌లో ఉన్నాం. ధనం ఎంత ఉన్నా పిల్లలకు బతికే అవకాశం ఉండాలన్నదే మన లక్ష్యం అన్నారు. మనకు భూమి, నీళ్లు, అడవులు ఉన్నాయి. విస్తృతంగా చెట్లు పెంచితే అపారమైన ఆక్సిజన్ లభిస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు. అద్భుతమైన అవకాశం ఉన్న దేశంలో అడవులను నాశనం చేశారు.

హరితహారం అనే చెబితే చాలా మందికి అర్థం కాలేదు. హాస్యాస్పదం చేశారు. కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శాసనసభలో జోకులు వేశారు. తుమ్మలూరులో మూడు, నాలుగేండ్ల కింద పెట్టిన చెట్లు పెద్దగా అయ్యాయి. ఈ విధంగా అన్ని ప్రాంతాల్లో పెట్టిన చెట్లతో తెలంగాణలో 7.7 శాతం పచ్చదనం పెరిగింది. అందరి కన్నా ముందుగా మన గ్రామ సర్పంచులను అభినందిస్తున్నాను. నేను చట్టం తెచ్చినప్పుడు వాళ్లకు కోపం వచ్చింది. ఆ చట్టం వల్ల ఇవాళ గ్రామాలు పచ్చగా మారాయి. తెలంగాణలో దారులు అందంగా తయారయ్యాయని కేసీఆర్ తెలిపారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల్లో నీళ్ల కోసం పంచాయతీ ఉందని కేసీఆర్ తెలిపారు.

# నాసిరకంగా డబుల్ ఇళ్ల నిర్మాణం

- కమీషన్ల కక్కుర్తితో డబుల్ నిర్మాణాలు
- నాసిరకం ఇంట్లో ఉంటావా అంటే ఎమ్మెల్యే గంపకు సవాల్
- టెక్రియాల్ ఇళ్లను సందర్శించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి,హైదరాబాద్,జూన్19(ప్రజామంటలు) : డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం ఫెయిల్ అయిందని కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి షబ్బీర్ అలీఆరోపించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాల్లో బీఆర్ఎస్ నేతలు 30 శాతం కమిషన్లు తీసుకుని నాసిరకం నిర్మాణాలు చేపడుతున్నారని షబ్బీర్ అలీ ఆరోపించారు. ఈ మేరకు నాసిరకం పనులను, తంతే కూలిపోయేలా ఉన్న గోడలను మీడియా ప్రతినిధులకు చూపారు. టెక్రియల్ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల దగ్గర కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లల్లో నాణ్యత లేదని చెప్పుకొచ్చారు. ఇక లబ్ధిదారుల ఎంపిక జరగముందే నిర్మాణాలు శిథిలావస్థకు చేరాయని తెలిపారు. 50 ఏళ్ల నాణ్యత ఉందని ఎమ్మెల్యే అంటున్నారని.. అదే నిజమైతే ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఈ బెడ్రూమ్‌లో 50 రోజులు ఉండాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గంప వస్తే నాణ్యత లేదని తాను చేసిన ఆరోపణలు రుజువు చేస్తానని సవాల్ విసిరారు. నాసిరకం నిర్మాణాల్లో ఉండేందుకు లబ్ధిదారులు ముందుకు రావటం లేదని పేర్కొన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు ఎప్పుడు కూలిపోతాయో తెలియడం లేదని వాపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వీటిని పడగొట్టి కొత్త నిర్మాణాలు చేపడతామన్నారు. అలాగే ఈ నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చిన తీరుపై విచారణ చేయించి అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు.

# దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

### రైతులను నిలువు దోపిడీ చేస్తున్న తీరు దారుణం

### పీపుల్స్ మార్చ్‌లో మల్లు భట్టి విక్రమార్క విమర్శలు



సూర్యాపేట,జూన్ 19 : తరుగు పేరిట క్వింటాకు 12 కిలోల కోతను విధిస్తున్న ఈ దళారీ ప్రభుత్వం రైతులను నిలువునా ముంచుతోందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రైతులను ముంచుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పీపుల్స్‌మార్చ్ పాదయాత్రలో భాగంగా 96వ రోజైన సోమవారం ఆయన తిప్పర్తి మండలం చిన్నసూరారం నుంచి గ్రామం మొదలై నకిరేకల్ నియోజకవర్గం తాటికల్ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తాటికల్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో విక్రమార్క మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలకులు పందికొక్కుల్లా ప్రజల సంపదను దోపిడీ చేస్తున్నారని, దొరల ప్రభుత్వాన్ని పారద్రోలి ప్రజాప్రభుత్వాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. నాలుగు కోట్ల ప్రజలను తాకట్టు పెట్టి రూ. 5లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ దివాళా తీయించారని అన్నారు. ధనిక రాష్ట్రం మిగులు బ్జడెట్‌గా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా దగా చేశారన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొలువులు రాక విద్యార్థులు, నిరుద్యోగులు గడ్డాలు పెంచుకుని రోడ్లమీద తిరుగుతుంటే ఉన్నత చదువులు చదివించిన తల్లిదండ్రులు నిరాశకు గురయ్యాయని అన్నారు. ప్రజల సంపదను విచ్చలవిడిగా పంపిణీచేసి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దొర చేస్తున్న దోపిడీతో సాధించుకున్న తెలంగాణ లక్ష్యాలు నెరవేరడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని విక్రమార్క హామీ ఇచ్చారు.

# భవిష్యత్తరాలకు స్వచ్ఛ వాతావరణం

### హరితహారంతో సంకల్పాన్ని ప్రకటించిన కెసిఆర్

### తెలంగాణలో పెరిగిన గ్రీనక కవర్ : ఎర్రబెల్లి



హైదరాబాద్,జూన్19(ప్రజామంటలు) : రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తీసుకు న్న అత్యంత ప్రధానమైన పథకాల్లో తెలంగాణకు హరితహారం ఒకటని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అ న్నారు. భవిష్యత్ తరాలకు ఆస్తులు పం చడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాదని చెప్పారు. ఇలా ఆలోచించటంతోపాటు ఆ దిశగా ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వామ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తి, వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో జరిగిన హరితోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2015-21 మధ్య రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 6.85 శాతం పెరిగిందన్నారు. ఇది 3 లక్షల 36 వేల ఎకరాలకు సమానమని చెప్పారు.

# ఢిల్లీలో కొనసాగుతున్న శేజల్ ఆందోళన


- తెలంగాణ భవన్‌లో నిరాహార దీక్ష
- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై చర్యకు డిమాండ్

న్యూఢిల్లీ,జూన్19 : న్యాయం కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బాధితురాలి పోరాటం కొనసాగుతోంది. సోమవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే బాధితురాలు, ఆరిజన్ డైరీ ప్రతినిధి శేజల్ నిరాహార దీక్ష చేపట్టారు. దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు డిమాండ్ చేస్తోంది.

కాగా... ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రభుత్వ భూమిని తన భూమంటూ తమకు అమ్మడంతో పాటు లైంగికంగా తనను వేధించారని శేజల్ ఆరోపించిన విషయం తెలిసిందే. కొద్ది రోజుల క్రితం ఇదే విషయంపై శేజల్ తెలంగాణ భవన్ ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే తోటి వారు స్పందించి శేజల్‌ను ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తరువాత కూడా శేజల్ తన పోరాటానికి కొనసాగించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే చిన్నయ్యపై చర్యలు తీసుకోవాలని సీబీఐకి ఫిర్యాదు చేశారు. మహిళా దినోత్సవం రోజు ఢిల్లీ తెలంగాణ భవన్‌లో కేసీఆర్ చిత్రపటానికి శేజల్ పాలాభిషేకం చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై సీఎం కేసీఆర్ చర్యలు తీసుకోవాలని కోరారు. దశబ్ది ఉత్సవాలలో భాగంగా మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలపై లైంగిక వేధింపులు చేసిన చిన్నయ్యని సస్పెండ్ చెయ్యాలని శేజల్ డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమం కోసం

ఎన్నో చేస్తున్నారని.. కానీ తమకు జరిగిన అన్యాయంపై పోరాడుతుంటే ముఖ్యమంత్రి స్పందించడం లేదన్నారు. దుర్గం చిన్నయ్యపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. నిరసన తెలపడంతో భాగంగా పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఆ తరువాత కూడా శేజల్ ఏదో ఒక విధంగా తన పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. తనకు న్యాయం కావాలని డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లాలంటూ పోలీసులు కూడా తనపై ఒత్తిడి తెచ్చారని తెలిపారు. బెల్లంపల్లి పోలీసులు దొంగలకు సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. మూడు రోజుల పాటు అక్రమంగా కిడ్నాప్ చేసి ఆధారాలు తీసుకుని, తమపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసులు ఎవరు పెట్టకపోయినా తమను అదుపులోకి తీసుకుని ఎమ్మెల్యే చెప్పినట్లు చేయాలంటూ సీఐ బాబురావు, ఎస్సై రాజశేఖర్, ఆంజనేయులు బెదిరించారని తెలిపారు. తెలంగాణాలో ఫిర్యాదులు చేస్తే ఎవరు పట్టించుకోలేదని.. అందుకే సీబీఐని ఆశ్రయించామన్నారు. కోర్టుకు వెళ్దామనుకుంటే పోలీస్ స్టేషన్‌లోనే తమను బెదిరించారన్నారు. ఈ పోరాటంలో కుటుంబ సభ్యుల మద్దతు తనకు ఉందని శేజల్ పేర్కొన్నారు.

## ప్రజానాడి




# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ లేఖ



హైదరాబాద్,జూన్19 (ప్రజామంటలు) : సీఎం కేసీఆర్‌కు బీజేపీ నేత బండి సంజయ్ లేఖ రాశారు. రిటైర్డ్ ఉద్యోగులకు 2 నెలలుగా పెన్షన్ విడుదల చేయకపోవడం పట్ల బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు రిటైర్డ్ అయ్యే తొలిరోజునే రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా కనికరం లేదా అని బండి సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లాలోనే 460 మంది ఉద్యోగుల పెన్షన్ ఫైళ్లు ఆర్థికశాఖ దగ్గర పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

# ప్రభావం చూపని నైరుతి ప్రవేశం

- మండుతున్న ఎండలతో జనం బెంబేలు
- మరో రెండ్రోజులు అత్యధిక ఉష్ణోగ్రతలు
- అరెంజ్ అలర్ట్ జారీ చేసినాతావరణశాఖ

హైదరాబాద్,జూన్18(ప్రజామంటలు) : నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ భానుడి ప్రతాపం కొన సాగు తూనే ఉంది. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు విలవిలలాడుతు న్నారు. ఓ వైపు మాడు పగిలే ఎండలు.. మరోవైపు వడగాలులు, తీవ్ర ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఈ నాలుగైదు రోజుల్లోనే ఉత్తరభారతదేశంలో వడదెబ్బతో ఇప్పటికే దాదాపు 100 మందికి పైగా మరణించినట్లు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. రెండ్రోజుల పాటు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా 44 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణశాఖ సూచించింది. దీంతో రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు.

మరో వైపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రాగల రెండు రోజుల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ వడగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో రాబోయే మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా గడిచిన 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వనపర్తి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్న నేపథ్యంలో ఈ జాగ్రత్తలు తీసుకుంటే.. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడంతోపాటు.. వడదెబ్బ వారి నుంచి తప్పించుకోవచ్చు.. ఎండ బాగా వచ్చే సమయంలో చల్లని ప్రదేశాల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలి.

# ఉస్మానియా వైద్య కళాశాలలో హరితహారం

## - మొక్కలు నాటిన ప్రిన్సిపాల్



సికింద్రాబాద్, జూన్ 19 ( ప్రజామంటలు) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉస్మానియా వైద్య కళాశాలలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి, అధ్యాపక బృందం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ శశికళ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మానవ మనుగడకు మొక్కలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కళాశాలలో పచ్చదనం పరిశుభ్రతకు ముఖ్య ప్రాధాన్యమిస్తూ, అధ్యాపక బృందం విద్యార్థులచే ప్రతి ఏటా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చేపట్టిన హరితహారం ఎంతో మంచి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి భావితరాల మనుగడకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ జయ, డాక్టర్ కిరణ్మయి, ఆచార్యులు డాక్టర్ జానకి, డాక్టర్ సుమలత, డాక్టర్ పద్మావతి, డాక్టర్ కవిత, ఎం పి హెచ్ ఓ లు వేణుగోపాల్ గౌడ్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతాఫల్మండిలో మెగా హెల్త్ క్యాంపు

## - వందలాది మందికి ఉచిత వైద్య పరీక్షలు, మందులు

## - ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



సికింద్రాబాద్, జూన్ 19 (ప్రజామంటలు) : రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సీతాఫల్మండి నామాల గుండులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నోముల ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ హెల్త్ క్యాంపులో వివిధ రకాల రోగాలకు పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేయనున్నారు. సోమవారం రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని నిర్వహించిన ఈ మెగా హెల్త్ క్యాంప్ లో వైద్యులు వందలాదిమంది వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత నోముల ప్రకాష్ రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో కులాలు, మతాలతో రాజకీయం చేస్తున్న తరుణంలో భారత్ జోడో యాత్ర నిర్వహించి దేశ ప్రజలను ఐక్యం చేసిన ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని, అంత ఏకమై కేంద్రంలో రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకువచ్చి దేశాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ ప్రెసిడెంట్ సురేష్ లాల్, బి బ్లాక్ ప్రెసిడెంట్ జగదీష్, మాజీ కార్పొరేటర్ ఎంఆర్ శ్రీనివాస్ , నాయకులు అభిషేక్ ,వహీద్ ఖాన్, శంకర్, ఎన్ విటల్, నాగులూరి అరుణ్ కుమార్, మీడియా ఇంచార్జీ సత్యం గౌడ్ , భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాస్థాయి టి.ఎల్.ఏం మేళా ప్రారంభం



హనుమకొండ జూన్ 19 (ప్రజామంటలు) : జూన్ 2 వ, తేదీ నుండి 22 వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా విద్యాశాఖ నిర్వహించే విద్యా దినోత్సవం పురస్కరించుకొని సోమ, మంగళ వారాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంబునిపేటలో బోధన, అభ్యసన ఉపకరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సెక్టోరియల్ అధికారి మాలోతు సారయ్య, డిసిఇబి కార్యదర్శి కృష్ణమూర్తి, స్థానిక ప్రధానోపాధ్యాయులు టి. శారదా బాయి, విషయ కన్వీనర్ లు కె. రమేష్ బాబు, డి పి సి నర్సింహా రావ్, గంప అశోక్ కుమార్, ఎమ్. బాలకుమార్, వై. నర్సింహా రెడ్డి, శ్రీనివాస రావు, గౌహర్ సాయిద్, సి ఎచ్ నాగేశ్వర్ రావ్, కె. రాంగోపాల్ రెడ్డి, న్యాయనిర్ణేతలు, పి.ఇ.టి లు, సి. ఆర్. పి లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



సికింద్రాబాద్, జూన్ 19 ( ప్రజామంటలు) : ఈనెల 21 బుధవారం రోజున నిరుపేద విద్యార్థులకు తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫతేనగర్ భగత్ సింగ్ పార్కు గ్రౌండ్ లో ఉచితంగా నోట్ బుక్కులు పంపిణీ చేయనున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ యు.చిన్నయ్య, ట్రస్ట్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ లు తెలిపారు. సంస్థ ఫౌండర్ చైర్మన్ వి.పాండు ముదిరాజ్ 8వ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించే ముఖ్య అతిథులుగా ఫతేనగర్ కార్పొరేటర్ పి.సతీష్ గౌడ్, సీఐ రవికుమార్, బీసీ సంఘం నేషనల్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్ గౌడ్, బోయిన్ పల్లి ఎస్.ఐ ఏ.రాజు హాజరవుతారన్నారు.

## హరితోత్సవములో ఫారెస్ట్ నర్సరీలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



భీమదేవరపల్లి జూన్ 19 (ప్రజామంటలు) : అటవీ శాతాన్ని పెంచాలన్న సదుద్దేశంతో సీఎం కేసీఆర్ "తెలంగాణకు హరితహారం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు కొన్ని కోట్ల మొక్కలు నాటి సంరక్షించడంతో పచ్చదనం పరిమళిస్తున్నదని ఎమ్మెల్యే ఓడితెల సతీష్ కుమార్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం ఎల్కతుర్తి మండలంలో కాకతీయ వనవిహార్ లో హరితోత్సవం ఘనంగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ, భూమిపై మనుషులు లేకపోయినా మొక్కలు, చెట్లు బ్రతకగలవు కానీ అవి లేకపోతే మాత్రం మనుషులు, ప్రాణులు బతకలేరు కాబట్టే మొక్కలకు ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా హరితహారం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అంకిత్ శంకువార్, ఎలుకతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, భీమదేవరపల్లి మండల జెడ్పిటిసి వంగరవి, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, ముల్కనూర్, వంగర ఎస్సైలు మహేందర్, నీరోజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవం



తరిగొప్పుల జూన్ 19 (ప్రజామంటలు) : తరిగొప్పుల మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ ఆధ్వర్యంలో టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు మండలంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ రెడ్డి, సనాది పోశయ్య, బృంగి శివకుమార్, పండుగ కనుకయ్య, దామెర తామస్, అరుణ్ రెడ్డి, ఎడ్ల నవీన్, రాకేష్, దామర జోసెఫ్, మహిళా కాంగ్రెస్ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో హరితోత్సవ కార్యక్రమం



హుస్నాబాద్ జూన్ 19 (ప్రజా మంటలు) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున హుస్నాబాద్ మైనారటి పాఠశాల లో ప్రిన్సిపాల్ రమాదేవి పాఠశాల అవరణలో హరితోత్సవం లో బాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం పాఠశాలలో విధ్యాధినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీవాణి పాఠశాల ఉపాద్యాయులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నియంత ప్రభుత్వం పై రాజీ లేని రాహుల్ పోరాటం

## ధరణి తో దళారులు బాగు పడుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజా మంటలు) : ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నియంత ప్రభుత్వం పై రాహుల్ గాంధీ రాజి లేని పోరాటం చేస్తున్నారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. పల్లె పల్లె కు ప్రవీణన్న గడప గడప కు కాంగ్రెస్ కార్యక్రమం లో భాగంగా ప్రవీణ్ రెడ్డి సోమవారం భీమ దేవరపల్లి మండలం రాం నగర్ మంగళ పల్లి గ్రామాల్లో పర్యటించారు. మొదటగా ప్రవీణ్ రెడ్డి మంగళ పల్లి లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ లో ఎన్నో అవక తవకలు ఉన్నాయని, ధరణి పోర్టల్ తో రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని అన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్, తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్, ఇంటికో ఉద్యోగం, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు, రైతు రుణ మాఫీ, నిరుద్యోగ భృతి ఇస్తామని అధికారం లోకి వచ్చిన కేసీఆర్ మాటలు కేవలం హామీల కు మాత్రమే పరిమితం అయ్యాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చిన సోనియా గాంధీ ఋణం తీర్చు కోవాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ లో చేరిన పలువురు యువకులు, మహిళలకు ప్రవీణ్ రెడ్డి పార్టీ కండువా ను కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తో పాటుగా మాజీ పిసిసి సభ్యులు చిట్టం పల్లి అయిలయ్య, మాజీ మండల అధ్యక్షులు కేతిరి లక్ష్మా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సయ్యద్ భాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల రాజయ్య, పిడిశెట్టి కనుకయ్య, ఆర్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ రామ చంద్రం, చేపుల్ల బుచ్చయ్య, కొడ కండ్ల సుదర్శన్ రెడ్డి, ఆదరి రవీందర్, డబ్బా శంకర్, మహిళా నాయకురాలు కుల్ల కుంట్ల అమల, పి. గోపాల్ రావు, నేతుల సంపత్, అనపురం శ్రీనివాస్, రాయిశెట్టి వనేష్ , పూదరి రవి, బొల్లి భిక్షపతి, బొల్లం పల్లి ప్రకాష్, మాడుగుల గోపి, చంద్ర మౌళి, కొడ కండ్ల ప్రవీణ్, మాడుగుల చింటు, గుడికందుల రాజు, మౌలానా, మాడుగుల సంపత్, పోష వేన శ్రీశైలం, చెన్న వేన విద్యా సాగర్, మారుపాక గణేష్, పోగుల కుమార్, సయ్యద్ హుస్సేన్, ముజీబ్, దప్పు అజయ్, కనకం అంజి, కొమురయ్య, ఖాసిం, కరీం, శ్రీనివాస్, ధన లక్ష్మి, కమల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంతానికి జల కల త్వరలో గండిపల్లి ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం

## ఎమ్మెల్యే సతీష్ కుమార్




అక్కన్నపేట్ 19 (ప్రజా మంటలు) : సోమవారం గౌరవెల్లి ప్రాజెక్టును సందర్శించి చీఫ్ ఇంజనీర్, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి త్వరలో గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ గారి చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభిస్తాము అని తెలిపారు. హుస్నాబాద్ మెట్ట ప్రాంతం ప్రధాన సమస్య అయిన సాగునీటి సమస్య 40,50 సంవత్సరాల నుంచి ఉన్న ఈ సమస్య గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభంతో తీరనుంది. 1,06,000 ఎకరాలు ఈ ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందబోతోంది, ఎస్సారెస్పీ 125 కిలోమీటర్లు మధ్యలో మిడ్ మానేరు నుంచి గౌరవెల్లి కి కాళేశ్వరం నుండి జలాలు రాబోతున్నాయి. గతంలో 1.4 టీఎంసీ డిజైన్ చేయబడిన ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కేసీఆర్ గారు ప్రత్యేక శ్రద్ధతో 8.23 టీఎంసీలు పెంచారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు కాళేశ్వరం ద్వారా 365 రోజులు నీళ్లు వస్తాయి. 96 మెగా వాట్స్ 2 పంపులు ఎప్పుడూ పనిచేస్తాయి. 1 పంపు స్పేర్ లో ఉంటుంది అన్నారు.మొత్తం గౌరవెల్లి ప్రాజెక్టు గురించి స్థల సేకరణ 3870 ఎకరాలు మరియు దేశంలో ఏ ప్రాజెక్టుకు ఇవ్వనటువంటి ప్రత్యేక పరిహారం కూడా గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 0.7 టిఎంసి నీళ్లు ప్రతిరోజు గౌరవెల్లి ప్రాజెక్టుకు వస్తాయి, ప్రాజెక్టు ద్వారా సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గంలో 57,852 ఎకరాలు, అక్కన్నపేట 4228 ఎకరాలు, హుస్నాబాద్ 10,582 ఎకరాలు, కోహెడ 11900 ఎకరాలు, సైదాపూర్ 5671 ఎకరాలు, చిగురుమామిడి 14,963 ఎకరాలు, భీమదేవరపల్లి 10,508 ఎకరాలకు సాగనీరు, హనుమకొండ జిల్లాలో వేలేరు, ధర్మసాగర్, కాజీపేట34,832 ఎకరాలు, జనగామ జిల్లాకు 48,148 ఎకరాలకు సాగునీరు అందుతాయి అని తెలిపారు. ఈ ప్రాజెక్టు మొత్తం విలువ 2215 కోట్లకు లిఫ్ట్ పంపు, స్థలసేకరణకు 484.76 లక్షలు. కేటాయించడం జరిగిందని అన్నారు.ఇందులో కుడి లిఫ్ట్ ద్వారా 90000 ఎకరాలు 47 కిలోమీటర్లు సాగునీరు, ఎడమ కాలువ ద్వారా 16000 ఎకరాలు 16 కిలోమీటర్లకు సాగునీరు అందుతుంది అని అన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల కోసం 250 కోట్లు స్థల సేకరణ కోసం వ్యయం చేయడం జరిగింది, 3919 ఎకరాలు స్థల సేకరణ జరగాల్సి ఉండగా ఇందులో 1676 ఎకరాలు స్థలం సేకరించాము, ఇంకా 2243 ఎకరాల స్థలం మిగిలి ఉందని తెలియజేశారు. గౌరవెల్లి ప్రాజెక్టు తర్వాత 1.5 టిఎంసి సామర్థ్యం గల గండిపల్లి ప్రాజెక్టు 14,000 ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో నిర్మించడం జరుగుతుందని దీనిని త్వరలో ప్రారంభిస్తాము అని ఎమ్మెల్యే అన్నారు.



అక్కన్నపేట్ మండలం మోత్కపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గొర్ల శ్రీకాంత్ అనే రైతు గడ్డివాముతో పాటు పైపులైన్లు తో సహా కొబ్బరి చెట్లు జామ చెట్లు దగ్ధం కావడంతో, 50 వేల వరకు నష్టం జరిగిందని అంచనా.

# తెలంగాణ తల్లికి సల్లని బువ్వకుండ కావలే...



తెలంగాణ తేజపు తేరంతా
ఇప్పుడు కొంత తంగేడు నవ్వుల పువ్వులై విరగబూసాయి....!
కొన్ని చరితల సాక్ష్యాల చెమరింతల దోసిల్లు
ఎంత తోడితే అంతా చరిత్ర
ఆనవాల్ల నైజాన్ని కళ్ళకు కట్టి
కుమ్మరిస్తూనేఉంది....!
మరువని ఉద్యమ ఊపిరితో
కొత్త వెలుగుల కాగడాల నీడల్లో
రాజకీయ చదరంగం
మూడు పువ్వులు ఆరుకాయలుగా
సిరులుకురుపించుకుంటుంది..!
బహుజనుల బలీయ పరిస్థితుల స్థితిగతల్లో మార్పులేని నేటినిజంలో
ఎత్తిన పిడికిల్లలో ఉద్యమ కన్నీరు ఉరిపోసుకుంటున్నాయి
తీరని సమాభివృద్ధిలో కొట్టుమిట్టాడుతూ....!
నేడు సంబరాల రోజులన్నీ
బొమ్మా బొరుసుకు వేలాడే తంత్రాలయ్యాయి
ఉన్నోడు ఉట్ల పండుగ
లేనోడు అట్ల పండుగ చేసుకున్నట్లు
లబ్ధిపొందినోడే సంతసాల విందుగావించబట్టే....!
మేధావుల మేర్పానీలన్నీ
పదవుల కొక్కెంలో ఉక్కిరి బిక్కిరై
తొక్కుడు బండ కింద పడ్డ చేతులైనయి....!
తెగించి వాగేటోడులేడు...
బెదిరిపోయే కాకుల్లేవు...
అంతా చెదిరిన కల్లాలకాడి కుమ్ములాటలే....
ఇగజూస్కో... గిప్పుడు తేటతెల్లం మాట జెప్పుతే
దుమ్మెత్తిపోసి వాతలు పెట్టుకుంటారు....!
కొంత మానవీయ నిర్లిప్తతకు స్వస్తిపలకాలే
ఏలే రాచరికాలన్నీ ఎజెండా తీర్మానాలు
సమదృష్టితో తెలంగాణ తల్లికి
సల్లని బువ్వకుండ కావాలే
గప్పుడే గీ తెలంగాణ లోకమంతా జై తెలంగాణ పాటల
బతుకమ్మ తీర్గ వన్నెల రంగులై మురుస్తరు...!!.

**రచన : చిందం (అంకారపు) సునీత**

# హరిత తెలంగాణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి



మహాదేవపూర్ జూన్ 19 (ప్రజా మంటలు) : మహాదేవపూర్ మండలంలోని తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలలో తొమ్మిదవ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా 5 ఎకరాల నర్సరీలో కాళేశ్వరం ముక్తి వనం దగ్గర అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హరితోత్సవం కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి జిల్లా చైర్ పర్సన్ జక్కు హర్షిని పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు కాబట్టే నేడు ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదికలో మన గ్రీనరీ 7,7కి పెరిగింది ఇది మన అందరి విజయం అదేవిధంగా కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించినటువంటి మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ దేశంలోనే గుర్తింపు పొందిందని, ఈ బ్యారేజ్ భూ సేకరణ మరియు ప్రాజెక్టు నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు జక్కు రాకేష్ ఎంపీపీ బి రాణి బాయ్ జడ్పిటిసి గుడాల అరుణ మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు విన్నపురెడ్డి వసంత పలిమెల మండల అధ్యక్షులు బాజీ తిరుపతి ఎస్సై భవాని సేన్ బిఆర్ఎస్ పార్టీ మహిళ మంథని నియోజకవర్గం కేదారి గీత ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ అటవీ శాఖ సిబ్బంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమం

## మొక్కలు నాటిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి



హుజురాబాద్ జూన్ 19 (ప్రజా మంటలు) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున పురపా లక చైర్ పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో హుజురాబాద్ పురపాలక సంఘ కార్యాలయము పరిధిలో హరితోత్సవ (మొక్కలు నాటడం) కార్యక్రమము ను నిర్వహించారు. ఈ కార్యక్రమము పట్టణములోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొేరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ శ్రీమతి కొలిపాక నిర్మల కౌన్సిల్ సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందము, కమిషనర్ సల్వాది సమ్మయ్య , మునిసిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు మెప్మా ఆర్పీలు, పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో హరితహారం కార్యక్రమంనకు ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి హాజరై గ్రామ సర్పంచ్ గూడూరి ప్రతాపరెడ్డి, ఎంపీపీ ఇరుమల రాణితో పాటు గా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ దేవేందర్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు మరియు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కెనడాలో త్రిభాషా మహా సహస్రావధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ అష్టావధానం



హైదారాబాద్ జూన్ 19 (ప్రజామంటలు): తెలుగువాహిని, ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మరియు తెలుగుతల్లి కెనడా ఆధ్వర్యంలో టొరంటోలో ఉన్న దుర్గా దేవి గుడిలో అష్టావధానం అత్యద్భుతంగా సాగింది. శరవేగంతో జరిగిన పూరణ లేఖకుల కలాలకి అందలేదు. చమత్కారమైన సంభాషణతో మొదలైన సభ, అప్రస్తుత ప్రసంగంతో ఇంకా చురుకై, ఆద్యంతమూ సభ్యులను నవ్వుల జల్లులలో ముంచెత్తింది. చాలా సంవత్సరాల తరువాత అవధాన ప్రక్రియని వ్యక్తిగతంగా చూడడం ఎంతో ఆనందంగా ఉందని సీనియర్ సిటిజన్లు హర్షం వెలిబుచ్చగా, తెలుగులో ఇలాంటి ప్రక్రియ ఒకటి ఉందని తెలుసుకోవడం తమ అదృష్టమని యువత ఆనందం వ్యక్తం చేసారు. ఆ విధంగా అన్ని వయసుల వారిని ఉర్రూతలూగిస్తూ పద్మాకర్ చేసిన అష్టావధానంతో తెలుగు సాహితీ కాంతులు కెనడాలో వెల్లివిరిసాయి. గత రెండునెలలుగా బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ అమెరికా, కెనడా దేశాలలో చేస్తున్న ఆధ్యాత్మిక, సాహితీ పర్యటనలో భాగంగా అమెరికాలో వివిధ రాష్ట్రాలలో ప్రవచనాలు, ఒక అష్టావధానము, ఒక శతావధానము కూడా నిర్వహించి ఇప్పుడు కెనడాలో మరొక అష్టావధానం చేశారు. సమస్య, ఆశువు, వర్ణన, అప్రస్తుతప్రసంగం ఇలా అన్ని అంశాలతో సభను మరింత రక్తికట్టించిన పృచ్ఛకులను, తెలుగువాహిని, ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మరియు తెలుగుతల్లి కెనడా సంస్థలను పద్మాకర్ గారు ప్రశంసించారు. అత్యంత వైభవంగా నిర్వహించబడిన ఈ సాహితీసదస్సు తెలుగు భాషాప్రియులకు కన్నులపండుగ అని పలువురు వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగుతల్లి కెనడా వ్యవస్థాపకురాలు లక్ష్మి రాయవరపు మాట్లాడుతూ 'ఏ దేశమేగినా ఎందు కాలిడినా చక్కటి తెలుగు మా ప్రాణ ప్రదం, తల్లి భూమి భారతిని గౌరవించడమే జాతికి నిండుతనం అన్న భావంతో తెలుగు తల్లి కెనడా నెలకొల్పబడింది. తెలుగుతల్లి పత్రిక కెనడాలో ఉన్న తెలుగు ప్రతిభనంతా ఒక చోటికి చేర్చే వేదిక" అని చెప్పారు. తెలుగు వాహిని అధ్యక్షులు త్రివిక్రం సింగరాజు మాట్లాడుతూ " శ్రీకృష్ణ దేవరాయల ఆముక్త మాల్యద చదవడం నించి, సభ్యులలో భావుకత పెంచే నేటి తరం వచన కవితలు వ్రాయించే దాకా పూచీ తెలుగువాహినిది" అని తెలియజేసారు. ఓంటారియో తెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు మురళి పగిడేల మాట్లాడుతూ "ఓంటారియోలో ఉంటున్న తెలుగువారికి కావలసిన సహాయం చేసి, సంస్కృతిని సంప్రదాయాన్ని కాపాడడమే ఓటీఎఫ్ ముఖ్య ఉద్దేశ్యమని" తెలిపారు.

## పోలీస్ గ్రీవెన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ ఎగ్గడి భాస్కర్

### ప్రజా సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి



జగిత్యాల జూన్ 19 (ప్రజామంటలు): ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 26 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్య లను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యా దులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్, గల్ఫ్ కు పంపిస్తానని డబ్బులు తీసు కొని మోసం చేసిన సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రాయికల్ జూన్ 19 ( ప్రజామంటలు): రాహుల్‌గాంధీ జన్మదిన సంద ర్భంగా రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు సోమవారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో అప్రజాస్వామిక పాలన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ స్వతంత్ర అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు రక్షణ రంగంలో భారత్ ను ఒక అజేయశక్తి గా నిలిపాయన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పిం చల్సిన ప్రభుత్వం యువతను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు. నిరుద్యోగ సమస్యను గుర్తిచడంలో కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు మ్యాకల రమేష్, రవీందర్ రావు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యేడి మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి షాకీర్, నాయకులు ఎద్దండి దివాకర్ రెడ్డి, మంద రమేష్, బాపురపు నర్సయ్య, కొమ్ముల ఆదిరెడ్డి, కొసరి మహేష్, బత్తిని భూమ య్య, మున్ను, కలీల్, అశోక్, మసూద్, రాకేష్ నాయక్, నర్సింహ రెడ్డి, ఏలేటి రాజేందర్, మధు, మురళి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్సుడ్ లో జగిత్యాల జిల్లా విద్యార్థికి ఆలిండియా 990వ ర్యాంకు



జగిత్యాల జూన్ 19 (ప్రజామంటలు): ఆదివారం విడుదల చేసిన ఐఐటీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాలలో జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లచ్చక్కపేటకు చెందిన విద్యార్థి బేతి రిశ్వంత్ రెడ్డి కి ఆలిండియా జనరల్ క్యాటగిరీలో 990వ ర్యాంకు సాధించాడు. విద్యార్థి తండ్రి బేతి కృష్ణారెడ్డి పంచాయతీరాజ్ శాఖలో సూపరింటెండెంట్‌గా హైదరాబాద్‌లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రిశ్వంత్ రెడ్డి కెమిస్ట్రీలో 87, ఫిజిక్స్ లో 74, మ్యాథ్స్ లో 58 మొత్తం 219 మార్కులు సాధించాడు. హైదరాబాద్ నల్లకుంట లోని నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదివాడు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో హరితోత్సవం



కొడిమ్యాల జూన్ 1 9 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం రోజున తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేనేని స్వర్ణలత, జడ్పిటిసి పునుగోటి ప్రశాంతి కృష్ణారావు, ఎంపీడీవో పద్మజ, సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు మేనేని రాజ నర్సింగ రావు, పోలు రాజేందర్, వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్, ఎంపీటీసీలు ఊట్కూరి మల్లారెడ్డి, సామల లక్ష్మణ్, ఎంపిఓ ప్రవీణ్, ఏపీవో సతీష్, ఈవో మహేష్, రేంజ్ ఆఫీసర్ లత, వార్డు సభ్యులు దీకొండ చంద్రశేఖర్, కాయిత జలజ రాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది వేడుకల్లో హరితహారం

### ఈత మొక్కలు నాటిన ఎమ్మెల్యే తనయుడు సంజయ్



మెట్‌పల్లి జూన్ 19 (ప్రజామంటలు): మెట్ పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా హరితహార కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్ డిఎస్పి రవీందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ ఎక్సైజ్ సీఐ రాధ, ఎక్సైజ్ ఎస్ఐ సమ్మయ్య, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, గీతా కార్మిక సంఘ సహకార సంఘ అధ్యక్షులు పూదరి సుధాకర్ గౌడ్, రేణుక ఎల్లమ్మ మెట్ పల్లి ఈత వనంలో ఈత మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే తనయుడు కల్వకుంట్ల సంజయ్ హరితహారం లో గౌడ సంఘ సభ్యులతో పాల్గొని ఈత మొక్కలు నాటారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ . ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని దీని ద్వారా ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యమైన గాలి వస్తుందని ఆరోగ్య రీత్యా అందరూ ఆరోగ్యవంతులవుతారని ఈ మొక్కల ద్వారా వర్షాలు అధికంగా పడతాయని పాడిపంటలు పండి తెలంగాణ సౌభాగ్యంగా ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ప్రతి ఇంటి వద్దకు పూల మొక్కలు గాని పండ్ల మొక్కలు గాని పెంచుకునే విధంగా మున్సిపాలిటీ వారు మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతుందని వాటిని తీసుకొని ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మూడు ముక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, డి.ఎస్.పి, ఎక్సైజ్, మున్సిపల్, అధికారులు మరియు గీత కార్మిక సహకార సంఘం నాయకులు పూదరి నర్సాగౌడ్, చెర్లపల్లి రాజేశ్వర్గౌడ్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ బంగారు కల కిషోర్, పురుషోత్తం, శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, పుల్ల చిన్నయ్య గౌడ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఎస్.ఐ. గా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కుమార్



కోరుట్ల జూన్ 19 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా పోలీస్ అధికారుల బదిలీలో భాగంగా గతంలో ధర్మపురి ఎస్ఐగా విధులు నిర్వర్తించిన కిరణ్ కుమార్ సోమవారం కోరుట్ల ఎస్.ఐ. గా బాధ్యతలు తీసుకు న్నారు. ఆయన మాట్లాడుతూ.... శాంతి భద్రతల పరిరక్షణకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో హరితోత్సవం సందర్భంగా సోమవారం మొక్కలు నాటిన సి.ఐ. ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ. సతీష్ లు సిబ్బంది



కరీంనగర్ జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణంలోని స్థానిక నారాయణ స్కూల్లో, స్టూడెంట్స్ మరియు యాజమాన్యంతో కలిసి కేక్ కట్ చేసిన జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ అనురాగ్ దసారపు, అభిలాష్ రెడ్డి, అక్షయ్, హర్షిత్, నవీన్, రంజిత్ తదితరులు .



జనగామ జిల్లా లింగాల ఘనపురం ఎమ్మార్వోగా బదిలీపై వచ్చిన వినయ్ లత ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు. లింగాల గణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, నేలపోగుల ఎంపిటిసి సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుగిల్ల నర్సయ్య, కుందారం ఎంపీటీసీ మందపురం రజిత ఉపేందర్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బర్ల కుమార్, జీడికల్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, కందగట్ల సుదర్శన్, చేరబుడ్డి సంపత్ రెడ్డి.

# నంది చౌక్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ధర్మపురి జూన్ 19 (ప్రజామంటలు): ఏఐసీసీ మాజీ అధ్యక్షులు భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నంది చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... కన్యాకుమారి టు కాశ్మీర్ వరకు భారత్ జొడో యాత్ర ద్వారా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకొని, దేశ ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తున్న భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ 1 ఎంపిటిసి కుంట సుధాకర్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహారాజు ప్రసాద్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, జైన ఉప సర్పంచ్ శ్రీనివాస్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫియోద్దిన్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ బి.సి. సెల్ అధ్యక్షులు మల్లేష్, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోచయ్య, టౌన్ యూత్ అధ్యక్షుడు అప్పం తిరుపతి, సీపతి సత్తెన్న, సుముఖ్, గరిగే రమేష్, అశెట్టి శ్రీనివాస్, అయ్యోరి మహేష్, మండల యూత్ అధికార ప్రతినిధి పురుషోత్తం, శ్రవణ్, రవి, రమణ ఇష్తికర్, నరేష్, భరత్, స్తంభంకాడి గణేష్, దేవవరం, నిరంజన్, అరవింద్, ప్రశాంత్, తిరుపతి, గణేష్, పరుశురాం, నవీన్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# బిసి యువజన సంఘ గోల్డెన్ జూబ్లీ వేడుకలు



కోరుట్ల టౌన్ జూన్ 19 (ప్రజామంటలు): కాచిగూడ రాష్ట్ర బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం హైదరాబాద్ లోని కాచిగూడ అభినందన హెూటల్ లో బిసి, యువజన సంఘం కార్యవర్గ సభ్యులు, నాయకుల సమావేశం జరిగింది. బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంకి ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.... నిరుద్యోగులకు తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బి సి కులాలకి అందించే ఆర్థిక సహాయం పది లక్షలకు పెంచి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో బిసి లు రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ గుజ్జకృష్ణ , తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం కన్వీనర్ తంగళ్లపెల్లి రాజ్ కుమార్, రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్య నారాయణ, బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ యువజన సంఘం నాయకులు ఇందూరి నరేష్, తొగిటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం దర్నా



జనగామజూన్19 (ప్రజామంటలు): ధరణి సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. సోమవారం సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల సమస్యలు పరిష్కరించాలని, ధరణి లోవున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు హాజరైన ఆది సాయన్న మాట్లాడుతూ.... ధరణిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, రుణాలు మాఫీ చేయాలని, రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలని, నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, 50 సం.లు నిండిన వారికి 5 వేల పెన్షన్ ఇవ్వాలని, భూసార పరీక్షలు జరిపి దానికి అనుగుణంగా రైతులకు శిక్షణ యిచ్చి నాణ్యమైన పంటలు వేయాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొప్పరి సోమయ్య, సి.హెచ్. అరుణ, ఎం. జనార్ధన్ గుర్రం మధు, సి.హెచ్. శంకర్, నాగరాజు, బి. వెంటేశ్వర్లు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది తెలంగాణ ఉత్సవం, హరితోత్సవం

### హరితహారం తెలంగాణకు మణిహారం

### హరిత నిధి... కేసిఆర్ లిఖించిన విధి...



చిగురుమామిడి జూన్ 19 (ప్రజామంటలు): ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మానవ ప్రయత్నం, తెలంగాణ 'హరితహారం' నేడు దేశానికి ఒక రోల్ మాడల్. పర్యావరణ హితానికే తెలంగాణకు హరిత హారం కార్యక్రమమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు హరితోత్సవ కార్యక్రమం సందర్భంగా సిఎం కెసిఆర్ రూపొందించిన ఈ పథకం దేశంలో మరెక్కడా లేదన్నారు. అడవుల్లో ఉండే కోతులు తిరిగి పోవడానికి, కానరాకుండా పోతున్న వానలు వాపస్ రావడానికే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. అత్యంత పకడ్బందీగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అంతా భాగస్వాములమై విజయవంతం చేద్దామనీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి గీకురు రవీందర్ స్వయంగా మొక్కలు నాటారు. అనంతరం అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. భూమి మీద పెరుగుతున్న జనాభా, ఉన్న సహజ వనరుల వినియోగం వల్ల తావావరణ సమతౌల్యం దెబ్బతిన్నదన్నారు. అడవుల్లో ఉండాల్సిన జంతువులు అంతరించిపోయి జీవ వైవిధ్యం దెబ్బ తినే దుస్థితి వచ్చిందన్నారు. వానలు సకాలంలో పడకపోవడంతో పాటు పర్యావరణానికి ముప్పు ఏర్పడుతున్నదన్నారు. వీటన్నింటి నుంచి మనల్ని కాపాడే అడవులు అంతరించిపోవడం మన స్వయం కృతాపరాధం అన్నారు. అందుకే సీఎం కెసిఆర్ చేపట్టిన హరిత హారం అద్భుత కార్యక్రమని ప్రజలు అంతా కలిసికట్టుగా ఈ కార్యక్రమంలో భాగస్వాములం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఈజీఎస్ హరిత సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, తాహసిల్దార్ జింక జయంత్ ఎంపీడీవో మామిడిపల్లి నరసయ్య, డిఈ రవీ ప్రసాద్, ఏవో రంజిత్ రెడ్డి, ఏపీఎం సంపత్, ఎంపీఓ శ్రవణ్, ఈజీఎస్ ఈసీ రాజయ్య అంగన్వాడి సిబ్బంది మహిళా సిఓ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ హరితోత్సవం

● పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



జనగామ జూన్ 19 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం పాలకుర్తి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. జనగామ జిల్లా పాలకుర్తిలో, అటవీ శాఖ నిర్వహించిన తెలంగాణ హరితోత్సవంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంపద వనంలో సామూహికంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తీసుకున్న అత్యంత ప్రాధాన్యతా పథకాల్లో తెలంగాణకు హరితహారం ఒకటి. మన వారసులకు, రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది. ఇలా ఆలోచించటంతో పాటు, ఆ దిశగా ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్య మంత్రి కె. చంద్రశేఖర్ రావు కు దక్కిందన్నారు. 2015-21 మధ్య రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 6.85 శాతం పెరిగింది. ఇది 3 లక్షల 36 వేల ఎకరాలకు సమానం. అదే సమయంలో రాష్ట్రంలో పచ్చదనం (గ్రీన్ కవర్) 7.70 శాతం పెరిగిందని మంత్రి వివరించారు. ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 273 కోట్ల 33 లక్షల మొక్కలు నాటాము. రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల 864 నర్సరీల ఏర్పాటు చేశాం. హరితహారం నిర్వహణ కోసం ఇప్పటిదాకా 10 వేల 822 కోట్ల వ్యయం చేశాము. 19 వేల 472 పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు. (13 వేల 657 ఎకరాల్లో), 2 వేల 11 బృహత్ ప్రకృతి వనాల ఏర్పాటు (6 వేల 298 ఎకరాల్లో) జరిగింది. రాష్ట్రం అంతటా 1 లక్ష 691 కిలో మీటర్ల మేర రహదారి వనాలు వేశారు. ఇందులో 12 వేల కిలోమీటర్లు బహుళ రహదారి వనాలు ఏర్పాటు అయ్యాయి అని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. 13 లక్షల 44 వేల ఎకరాల అటవీ పునరుద్ధరణ, 1 లక్ష 40 వేల ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేశాము. 24 కోట్ల53 లక్షల మొక్కలు నాటడం జరిగింది. పునరుద్ధరణ ద్వారా పెరిగిన మొక్కలు 53 కోట్ల 84 లక్షలని మంత్రి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు సమీపంలో 109 అర్బన్ ఫారెస్ట్ పార్కులు, 75 వేల 740 ఎకరాల్లో ఈ పార్కులు అభివృద్ధి జరిగింది. 164 హరిత వనాల్లో వంద శాతం పచ్చదనం సాధించేందుకు 1లక్ష 71వేల ఎకరాల్లో 1 కోటి 6 లక్షల మొక్కలు నాటాము.దీంతో తెలంగాణ రాష్ట్రం హరిత హారానికి అనేక అవార్డులు, రివార్డులు వచ్చాయని మంత్రి చెప్పారు. ఐక్యరాజ్య సమితి, నీతి ఆయో గ్ అభినందించారు. అత్యధిక జీవవైవిధ్యం గల నగరంగా గుర్తింపు పొందిందని తెలిపారు.

**జనగామ జిల్లాలో....**

జనగామ జిల్లాలో 2016 నుండి ఇప్పటివరకు 4 కోట్ల 20 లక్షల 83 వేల మొక్కలు నాటారు. జనగామ జిల్లాలో 281 గ్రామ పంచాయతీల యందు నర్సరీలను గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా పెంచుతున్నారు. అటవీ, మున్సిపాలిటీ, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా మొత్తం 294 నర్సరీలను ఏర్పాటు చేశారు. అందులో 63 లక్షల 31 వేల మొక్కల పెంపకం చేస్తున్నారు. 2018 నుండి ఇప్పటివరకు మొత్తం 2 కోట్ల 9 లక్షల 98 వేల మొక్కల పెంపకం చేపట్టారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జనగాం జిల్లాలో వివిధ శాఖల ద్వారా 34 వేల మొక్కలు నాటారు. 2023 వ సంవత్సరం జనగాం జిల్లా వ్యాప్తంగా 28 లక్షల 46 వేల మొక్కలు నాటే లక్ష్యంగా వుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వివరించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలో కి అడుగుపెడుతున్న సందర్భంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోడం జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచన విధానం ద్వారా రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చేందుకు పనిచేయాలని సూచించారు జిల్లాలో 281 గ్రామపంచాయతీలకు గాను అటవీ శాఖ నర్సరీలు కలుపుకొని (294) నర్సరీల్లో ప్రజల డిమాండ్కు తగిన విధంగా మొక్కలు సిద్ధం చేస్తున్నామని అన్నారు జిల్లాలో అటవీ శాతం పెంచేందుకు పల్లె ప్రకృతి వనాలు బృహత్ పల్లె ప్రకృతి వనాలలో రెండు కోట్ల మొక్కలను నాటేందుకు సిద్ధంగా ఉన్నామని నాటిన మొక్కల రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు తద్వారా వర్షాలు అధికంగా పడి అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఈ హరితోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ రామిరెడ్డి, డిపిఓ రంగాచారి, జడ్పిటిసి శ్రీనివాసరావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, సర్పంచ్ యకంత రావు, సంబంధిత విభాగాల సిబ్బంది మొక్కలు నాటి, హరితహారంపై ఏర్పాటు చేసిన గోడ పత్రికను ఆవిష్కరించి, హరిత ప్రతిజ్ఞ చేశారు.

బి.సి. లకు లక్ష ఆర్థిక సహాయంలో
ముదిరాజులను చేర్చాలి

## ముదిరాజ్ బంధు ఇవ్వాలి

డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం



ఇబ్రహీంపట్నం జూన్ 19 (ప్రజామంటలు): మండల కేంద్రలో ముదిరాజ్ సంఘ సభ్యులు తెలంగాణలో ఇచ్చే బీ.సీ. బంధులో ముదిరాజ్ లను చేర్చాలి, ముదిరాజ్ లకు ముదిరాజ్ బందు కల్పించాలి, జగిత్యాల జిల్లా ముదిరాజ్ కులస్తులకు ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి సబ్సిడీ లు లభించడం లేదని మా పై చిన్న చూపు సరికాదని, బీసీ డి నుండి బీసీ ఎ కు మార్చాలని డిప్యూటీ తహసీల్దార్ పద్మకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల చిన్న సాయన్న, పిట్టల వంశీ, గడ్డం మహేష్, గడ్డం శేఖర్, రొయ్యల సత్యం, నేమురి నరేష్, గుండవేణి బావులు,పిట్ల సాగర్, నేమురి నరేంధర్ ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షుడుగా వల్లకొండ దీపక్



ఇబ్రహీంపట్నం జూన్ 19 (ప్రజా మంటలు): ఇబ్రహీంపట్నం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షుడుగా వల్లకొండ దీపక్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ధర్మారం వెంకటేశ్వర స్వామి ఫంక్షన్ హాల్లో మండలం లోని ఫోటోగ్రాఫర్స్ అందరూ సమావేశమై అధ్యక్షుడుగా వల్లకొండ దీపక్, ఉపాధ్యక్షుడుగా క్యా తం వంశీకృష్ణ, సెక్రటరీగా దాసరి ప్రకాష్ ను ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ను పలువురు అభినందించారు.

## బి.సి పద్మశాలీలను రూ. లక్ష పథకంలో అవకాశం కల్పించాలి



జనగామ జూన్ 19 (ప్రజామంటలు): బి.సి. పద్మశాలీలను లక్ష రూపాయల పథకంలో అవకాశం కల్పించాలని, దరఖాస్తులు జూలై నెల ఆఖరు వరకు పొడిగించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు మంగళంపల్లి జనార్ధన్ డిమాండ్ చేశారు.సోమవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఒక్కొక్క దరఖాస్తుదారుడు సంబంధిత ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న సకాలంలో అందడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత కిందిఅరుణ,సొప్పరి సోమయ్య, ఆది సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లో హరిత ఉత్సవం




కోరుట్ల టౌన్ జూన్ 19 (ప్రజామంటలు): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు, కోరుట్ల లోని వెంకట సాయినగర్ లో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ మున్సిపల్ కమిషనర్ అయాజ్ ఈ సందర్భంగా అన్నం లావణ్య అనిల్, ఆయాజ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరిత హారం ప్రారంభించినదని తెలంగాణను హరిత తెలంగాణగా మార్చడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని ఈ కార్యక్రమం వల్ల తెలంగాణలో హరిత విప్లవం వచ్చిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క ను నాటి పచ్చని తెలంగాణ గా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఇతర కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్ధన మందిరానికి

## అంతర్జాతీయ స్ధాయి గుర్తింపు

అమెరికాలో అవార్డు అందుకున్న ఫౌండర్ రెవ. డాక్టర్ సంగాల పాల్సన్‌రాజ్




కరుణాపురం జూన్ 19 (ప్రజామంటలు): హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో క్రీస్తుజ్యోతి ప్రార్ధన మందిరానికి అంతర్జాతీయ స్ధాయిలో గుర్తింపు లభించింది. 40 వేల మంది కూర్చొని ఏకకాలంలో ప్రార్ధనలు చేసే అతిపెద్ద చర్చి నిర్మాణం చేసినందుకు డెన్నీ కె డెవిస్ పీస్ 2023 అవార్డును అమెరికన్ మల్టీ ఎత్నిక్ కోయలిషన్ , 7వ కాంగ్రెషనల్ మల్టీ ఎత్నిక్ అడ్వైజరీ టాస్క్ ఫోర్స్ ఆద్వర్యంలో అమెరికా దేశంలో అంగరంగ వైభవంగా జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో సోసైటీ ఆఫ్ క్రైస్ట్, ప్రెసిడెంట్, క్రీస్తుజ్యోతి మినిస్ట్రీ, ఫౌండర్ రెవ. డాక్టర్ సంగాల పాల్సన్ రాజ్‌కు ఆదివారం అందజేశారు. డాక్టర్ పాల్సన్‌రాజ్ మాట్లాడుతూ గుర్తించి అవార్డు ఇచ్చిన సంస్ధకు ధన్యవాదాలు తెలుపుతూ సంస్ధ మరింత అభివృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుండి ఈ అవార్డు రావడం పట్ల సోసైటీ ఆఫ్ క్రైస్ట్ జనరల్ సెక్రటరీ రెవ. డాక్టర్ జయప్రకాశ్ గోపు హర్షం వ్యక్తం చేశారు. పట్టుదలతో ప్రభువు పనిలో నమ్మకంగా చేసిన సేవలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానమన్నారు.

## మానవ మునగడకు చెట్లు జీవకోటికి ప్రాణవాయువు

రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్



సారంగాపూర్ జూన్ 19 (ప్రజామంటలు): మానవ మనుగడకు చెట్లు ఆధారమని, జీవకోటికి ప్రాణవాయువు అవసరమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ బతుకమ్మ కుంట అటవీ క్షేత్రం, ధర్మపురి మండలం నేరెళ్ళ లో జరిగిన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచం అబ్బురపరిచే విధంగా తెలంగాణ రాష్ట్రం లో హరిత హారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రణాళికబద్ధంగా, భావితరాల వారికి పర్యావరణ సంపదను అందించేందుకు ప్రవేశపెట్టి, ఇప్పటి వరకు 8విడతల్లో రాష్ట్రంలో 230 లక్షల మొక్కలు నాటాలనే యూక్ష్యం కాగా, 273 కోట్ల మొక్కలు అధికారుల కృషి, ప్రజల భాగస్వామ్యంతో నాటి సంరక్షించడం జరిగిందని తెలిపారు. మొక్కల సేకరణకు జిల్లాలో నర్సరీలను ఏర్పాటుచేయడం, అవసరమైన మొక్కలు పెంచడం జరిగి, ఆయా ప్రాంతాలలో పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతున్నదని తెలిపారు. పర్యావరణాన్ని సమతుల్యం చేయడానికి, అడవులను పూర్వ వైభవం తీసుకురావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. స్థానిక సంస్థలలో 80 శాతం మొక్కలు సంరక్షించడానికి చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. నిబద్ధత, సామాజిక స్పృహ, ముందు చూపుతో హరిత హారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారని తెలిపారు. జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ%ాా%. ఆ కాలంలో అశోకుడు చెట్లు నాటాడని మనం పుస్తకాల్లో చదివాం, కానీ రాష్ట్రంలో ని ప్రజలకు అవసరమైన పచ్చదనం అందించాలనే ముందు చూపుతో తెలంగాణ ముఖ్యమంత్రి హరితా హారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి, 7.78 శాతం గ్రీనరీ కవరేజీ చేయడం జరిగిందన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 93 శాతం మొక్కలను సంరక్షించడం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ%ాా%. భావితరాల వారి జీవనానికి అవసరమైన వాయువు, నీరు అందించడానికి మొక్కల పెంపకం దోహద పడుతుందనీ అన్నారు. ప్రతీ గ్రామంలో నర్సరీలు ఏర్పాటు వేయడం, అవసరమైన మొక్కలు పెంచడం జరుగుతున్నాయని, గ్రీన్ ఆక్షన్ ప్లాన్ తో సుందరీకరణ పనులు చేపట్టడం, మొక్కలను సంరక్షించడం జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 409 పల్లె ప్రకృతి వనాలు, 90 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యం తోనే విజయవంతం అవుతాయని తెలిపారు. జిల్లాలో 13 ఎకరాలలో 10 బ్లాకుల్లో దశాబ్ది వనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సారంగాపూర్ లో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ%ాా%. సమగ్ర ఆలోచనలతో హరిత హారం పవిత్ర కార్యక్రమాన్ని రూపొందించి ప్రపంచంలోనే 3వ అతి పెద్ద ప్రయత్నమని అన్నారు. యాదాద్రి మాడల్ లో మొక్కలను పెంచడం జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు ప్రశంసా పత్రాలు, మెమొంటో లను అందించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్డీఓ మాధురి, స్థానిక సర్పంచులు, జెడ్పీటీసీలు, ఎంపిపి, ఇతర ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మనోహర్ రెడ్డి, ఎంపీపీ కోలజమున శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సురేందర్, మండల అధ్యక్షులు అండ్ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, రైతు బంధు సమితి కన్వీనర్ కోల శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు, అటవీశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఊరూరూ కదలాలి



ఎం.ఎస్.పి. జనగామ జిల్లా ఇంచార్జి
ఇనుముల నర్సయ్య మాదిగ

జనగామ జూన్ 19 (ప్రజామంటలు): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్న పాలకుల కన్నులు తెరిపించే విధంగా హైదరాబాద్ కేంద్రంగా లక్షలాది మందితో మాదిగ జాతి ప్రభంజనాన్ని చూపెడతామని, ఉద్యమం ప్రస్తుతం కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో గ్రామాలను దండోరోద్యమ కేంద్రాలుగా మార్చి మాదిగ జాతి శక్తిని చాటుకోవాలని ఊరూరు కదిలేలా మరో పోరాటానికి సన్నద్ధం కావాలని ఎం.ఎస్.పి. జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ పిలుపునిచ్చారు. ఎం.ఎస్.పి, ఎం.ఆర్.పి.ఎస్, వి హెచ్ పి ఎస్ సంఘాల పాలకుర్తి మండల సమావేశం ఎం.ఎస్.పి సీనియర్ నాయకుడు చెరుపల్లి యాదగిరి స్వామి మాదిగ అధ్యక్షత జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇనుముల నర్సయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగ జాతి చేస్తున్న ఉద్యమం ప్రస్తుతం చాలా కీలక దశకు చేరిందని అన్నారు. పాలకులకు నిజాయితీ, చిత్తశుద్ధి, ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం లేకపోవడం వల్లనే వర్గీకరణ బిల్లు ఆలస్యం అవుతుందని అన్నారు. .వర్గీకరణ ఉద్యమం దక్షిణ భారతదేశం మొత్తం బలంగా విస్తరించిందని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని దాటివేసి ముందుకు వెళ్లే పరిస్థితి పాలకులకు కనపడడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అంశమే రాజకీయ ఎజెండగా ఉంటుందని తెలంగాణలో అత్యధిక జనాభా గలిగిన మాదిగలకే రాజకీయాలను శాసించే సత్తా ఉన్నదని, ఈసమయంలో జాతి భవిష్యత్తు కోసం ఎస్సీ వర్గీకరణ సాధనే ధ్యేయంగా ఊరూరా మాదిగలంతా ఏకమై ఉద్యమం వైపు కదలాలని అన్నారు. పోరాటంలో వీరులుగా ముందుకు సాగుతున్న మాదిగ బిడ్డలు రాజకీయ శక్తిగా ఎదగడానికి చైతన్యం పెంచుకోవాలని జాతిలో ఓటు చైతన్యం తేవాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు బీజేపీ తక్షణమే పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. అంత్యోదయ స్ఫూర్తి మా విధానమని గొప్పలు చెప్పే బిజెపి సంపూర్ణ మెజార్టీ ఉండి కూడా వర్గీకరణ బిల్లు పెట్టకుండా అన్యాయం చూస్తుందని, బిజెపి అన్యాయం చేస్తుంటే, రాజకీయ పక్షాలు మౌనం వహిస్తున్నాయని మండిపడ్డారు. మాదిగ జాతి సామాజికంగా రాజకీయంగా ఐక్యతతో ఉండాలని అన్నారు. చివరి దశలో ఉన్న వర్గీకరణ అంశాన్ని సాధించుకునేందుకు రాజకీయాల కతీతంగా దేశానికి మాదిగల ప్రభంజనాన్ని మరొక్కసారి రుచి చూపించాలని కోరారు. అందుకు జాతి ఉద్యమాన్ని పునర్నిర్మించుకోని నిర్మాణాత్మకంగా బలపడాలని కోరారు. జాతిని విచ్చిన్నం చేసే పాలకుల కుట్రలకు మాదిగలు బలి కావద్దని, ఎస్సీ వర్గీకరణ సాధనతో పాటు సొంత రాజకీయ అస్థిత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో జరుగుతున్న పోరాటానికి మాదిగలంతా అండగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కోకన్వీనర్ బొట్ల మహేష్ మాదిగ, ఎం.ఎస్.పి. దేవరుప్పుల మండల ఇంచార్జ్ పడమటిరెడ్డి నరసింహులు, మండల నాయకులు గాయాల సురేందర్ మాదిగ, మండల నాయకులు కౌడాగాని మహేందర్, కదారి యాకయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

## జనసేన బలోపేతానికి కృషి చేద్దాం
## నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్



జగిత్యాల జూన్ 19 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరం కృషి చేద్దామని జనసేన జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక హోటల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ త్వరలోనే జనసేన-పవనన్న ప్రజాబాట కార్యక్రమం చేపట్టి ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కార్యకర్తలతో మమేకమై పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూ పల్లెపల్లెనా జనసేన జెండా నిర్మాణ కార్యక్రమాలతో ముందుకు పోదామని పిలుపునిచ్చారు. జనసేన బలోపేతానికి ప్రతిఒక్కరు నిరంతర కృషి చేయాలని జనార్ధన్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జగిత్యాల మండల అధ్యక్షులు బొల్లి రాము, ఉపాధ్యక్షులు లక్ష్మన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శనిగరపు రాకేష్, సెక్రటరీ గొడుగు శ్రీనివాస్, కిరణ్ సింగ్ తాటి పెల్లి అజయ్, గౌతమ్, కొంగరి శివ కుమార్, గంగాధర్, వద్లురి హరీశ్, రాయికల్ మండలం కాసవేని మల్లికార్జున బాబు, బొద్దుల శివ కుమార్ బాబు, వీర, మహిళ విభాగం మొగులోజి విజయ, స్వప్న, పద్మ, శ్రావణి, గీత, కోరుట్ల నాయకులు అజయ్ కుమార్ ఉన్నారు.

## ఇందుర్తి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా చేల్పూరి విష్ణమాచారి




చిగురుమామిడి జూన్ 19 (ప్రజామంటలు): చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామం లో విశ్వబ్రాహ్మణ సంఘం ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా చేల్పూరి విష్ణమాచారి అయిదవ (5) సారి ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విష్ణమాచారి మాట్లాడుతూ.... సంఘంను ముందుండి నడిపించి ఎవరికి ఏ ఆపద వచ్చిన సంఘం అభివృద్ధికి కృషి చేస్తా అని అన్నారు. ఎన్నికైన వారిలో ప్రధాన కార్యదర్శిగా మంతెన సాంబమూర్తి, ఉపాధ్యక్షునిగా శ్రీరా ముల సత్తయ్య, కోశాధికారిగా చేల్పురి శంకరాచారి, సహాయ కార్యదర్శిగా, మామిడాల సాంబమూర్తి, మంతెన కుమారస్వామి, కార్య వర్గ సభ్యులుగా పెందోట రఘు, మంతెన మధు, మంతెన శ్రీకాంత్, శ్రీరాముల మహేందర్, చెల్పూరీ సదానందం, మంతెన శ్రీనివాస్ సలహాదారులుగా శ్రీరాముల చంద్రయ్య, చేల్పూరీ సుందయ్య, మంతెన కనుకయ్య, శ్రీ రాముల కనుకయ్య, బండోజు రాజేందర్, సభ్యులు విశ్వపతి లింగమూర్తి, లక్ష్మిపతి ఉత్తమాచారి, వెంకటస్వామి, సతీష్, రవీందర్, వైకుంఠం, రమేష్, అంజయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల హరితహారం



ఇబ్రహీంపట్నం జూన్ 19 (ప్రజామంటలు): మండల పరిధి లోని తెలంగాణ దశాబ్ది సంపద వనంలో అడిషనల్ కలెక్టర్ మకరందతో కలిసి ఎంపీపీ జాజల భీమేశ్వరి. సర్పంచ్ నేమూరి లతా సత్యనారాయణ మొక్కలు నాటారు. వర్షకొండ గ్రామంలో సర్పంచ్ దొంతుల శ్యామల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కంటం ప్రభు, కార్యదర్శి రాకేష్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు పొనుకంటి చిన్న వెంకటి, ఎంపీటీసీ రాములు, ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, బి ఆర్ ఎస్ నాయకులు దొంతుల తుక్కరాం, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్, విఓఏ పాల్గొన్నారు.

## సర్వర్ బిజీ తో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు




చిగురుమామిడి జూన్ 19 (ప్రజామంటలు): చిగురుమామిడి మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో బీసీ బందు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం సోమవారం వందలాది మంది లబ్ధిదారులు బారులు తీరారు. ఈనెల 20 తేదీ చివరి రోజు కావడంతో గడువు లోగా కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మీ సేవలో అప్లై చేసుకుని తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ ఉదయం నుండి మొదలుకొని రాత్రి వరకు అక్కడే ఉంటూ లబ్ధిదారులు వేచి చూడడం జరుగుతుంది గత పది రోజులుగా మండలం లోని లబ్ధిదారులు బీసీ బందు అప్లికేషన్ కొరకు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం అటు మీ సేవలో చుట్టూ ఇటు తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగడం జరుగుతుంది. వేలాది మంది అప్లికేషన్లు చేసుకోవడంతో తాసిల్దార్ కార్యాలయంలో సర్వర్ బిజీ రావడంతో పాటు మీసేవ సెంటర్లలో సైతం సర్వర్ పనిచేయక పోవడంతో మరోవైపు గడువు ఒకరోజే ఉండడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వము బి.సి. బందుకు ఈనెల చివరి వరకు గడువు పెంచాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికిని బీసీ బందు ఎవరికి దక్కుతుందో కానీ లబ్ధిదారులు మాత్రం పరేషాన్ తో పాటు అయోమయంలో ఉన్నారు.

## బీసీ రుణాల దరఖాస్తుల గడువు పెంచాలి: సి.పి.ఐ



ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం లోని బీసీ రుణాల దరఖాస్తు గడువు విష యముపై మండల కార్యదర్శి ఊట్కూరి రాములు బీసీలకు ఇచ్చే రుణాలు అన్ని కులాలకు వర్తింపజేయాలి. అదేవిధంగా క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు తాహసిల్దారు ఆఫీసు చుట్టూ తిరిగిన సకాలంలో అందడం లేదు దీనివలన మండుటెండలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ దరఖాస్తుల గడువును జులై 20 వరకు గడువు పెంచాలి అదేవిధంగా లక్ష రూపాయల రుణాన్ని అన్ని కులాలకు అందే విధంగా ప్రభుత్వం



జనగామ పట్టణానికి చెందిన బి.ఆర్.ఎస్. నాయకులు పానుగంటి సువార్త ప్రవీణ్ కుమార్ పెళ్లి రోజు సందర్భంగా జనగామ పట్టణం లోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం. పాల్గొన్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, టిఆర్ఎస్ జనగామ పట్టణ నాయకులు పండుగ నరేష్, సిద్ధంకి సుమన్.

## హరితహారంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో హరితహారం



ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలోని హరిత హారం లో భాగంగా ఎల్కాతుర్తి పోలీసులు పోలీస్ స్టేషన్ ఆవరణలో చెట్లు నాటి పచ్చదనానికి మేము కూడా ఉన్నామని ఎల్కాతుర్తి ఎస్ఐ జక్కుల పరమేష్ కొనియాడారు చెట్టు పెట్టడమే ముఖ్యం కాదని ఆ చెట్టు పెద్దది అయ్యేవరకు బాధ్యత తీసుకుంటామని చెప్పారు దాదాపు పోలీస్ స్టేషన్ ఆవరణలో 30 చెట్లు నాటారు. ఇందులో ట్రైనింగ్ ఎస్సీ సీఐప్రవీణ్కుమార్,హెడ్కానిస్టేబుల్,కానిస్టేబుల్స్,సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణ పంచమ వార్షికోత్సవ వేడుకలు



జగిత్యాల జూన్ 19 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి హరి హరాలయంలో గత ఐదు సంవత్సరాలుగా హనుమాన్ చాలీసా భక్త బృందం చే పారాయణ కార్యక్రమం కొనసాగుతుండగా పంచమ వార్షికోత్సవ వేడుకలు జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని కొండపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారాయణంతోపాటు భజనలు కొనసాగించారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విచ్చేసిన భక్తులకు భక్త బృందానికి అన్న ప్రసాద వితరణ చేశారు. స్వామివారి నామ స్మరణతో ఆలయం అంతా మారుమోగింది.



జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల టౌన్ సి.ఐ.గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన నటేష్ గౌడ్, ట్రాఫిక్ ఎస్.ఐ. గా భాధ్యతలు చేపట్టిన రామచంద్రం



జగిత్యాల జిల్లా కేంద్రం లోని భవాని నగర్ సోషల్ వెల్ ఫేర్ పాఠశాలను సందర్శించి, పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని యజమానిని ఆదేశించిన ఎమ్మెల్యే. అనంతరం విద్యార్థులను పాఠశాలలో సౌకర్యాలను అడిగి తెలుసుకొని, విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

## ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రోద్భలం..

# సహకారం తోనే రామకృష్ణయ్య హత్య

### మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



జనగామ జూన్ 19 (ప్రజామంటలు): విశ్రాంత ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య ను దారుణంగా హత్య చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నదని పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామలో మాట్లాడుతూ.... దళిత వర్గానికి చెందిన రామకృష్ణయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకుల అరాచకాలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తుంటే ఓర్వలేక అంతం మొందించడం సరైన పద్ధతి కాదన్నారు. హత్యలు చేయడం సమస్యకు పరిష్కారం కాదని, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రోద్భలం, సహకారం తోనే రామకృష్ణయ్య హత్య జరిగిందని, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కబ్జాలు, భూదాహం వల్లనే నియోజకవర్గంలో భూ సెటిల్మెంట్లు అరాచకాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. రామకృష్ణయ్య కుమారుడు ఈ హత్యలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పాత్ర ఉందని ఫిర్యాదు చేస్తే పోలీసులు ఎమ్మెల్యే పేరును ఎఫ్ఐఆర్ లో చేర్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే పోలీస్ ఉన్నతాధికారులు ఫిర్యాదు ఆధారంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని ఏ వన్ గా నమోదు చేసి నిష్పక్షపాత విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే ఈ హత్య జరిగేది కాదు జనగామ నియోజకవర్గంలో మండలానికి ఇద్దరు ముగ్గురు ఏజెంట్లను ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి నియమించుకొని వారి ద్వారా భూదందాలు చేస్తూ పచ్చని నియోజక వర్గంలో కక్షలు, కూర్పణ్యాలకు ఆజ్యం పోస్తూ ఇప్పటివరకు లేని విష సంస్కృతిని నియోజకవర్గంలో తెచ్చిన ఘనత ముత్తిరెడ్డిదే. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత పోలీసులపై ఉందని, ప్రస్తుత పోలీస్ కమిషనర్ అంటే ఇప్పుడు ప్రజల్లో ఒక నమ్మకం ఉంది కాబట్టి రామకృష్ణయ్య హత్య కేసులో ప్రమేయం ఉన్న ముత్తిరెడ్డిని విచారణ చేస్తేనే అసలు నిజాలు బయటకు వస్తాయని, పోలీసులు వారి నిజాయితీని నిరూపించుకోవాలని, రామకృష్ణయ్య కుటుంబానికి న్యాయం జరగకపోతే చట్టపరంగా పోలీసు ఉన్నతాధికారులను కలిసి వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని అన్నారు.

## నియంతృత్వ ప్రభుత్వంపై అలుపెరుగని పోరాటం చేస్తున్న రాహుల్

### ధరణి తో దళారులు బాగు పడుతున్నారు

### ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ

### పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న గడపగడపకు కాంగ్రెస్...

### మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



భీమదేవరపల్లి జూన్ 19 (ప్రజామంటలు): నియంతృత్వ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ రాజీలేని పోరాటం చేస్తున్నారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. పల్లె పల్లె కు ప్రవీణన్న ...గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రవీణ్ రెడ్డి సోమవారం భీమదేవరపల్లి మండలం రాంనగర్ - మంగళ పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్న నియంత ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. దేశంలో పెరిగి పోతున్న నిరుద్యోగం, పెట్రోల్, డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలను నిరసిస్తూ, మతద్వేషం, హింస, అహంకారాన్ని పారద్రోలి దేశ ప్రజల్లో వినయం, అహింస, కరుణను పెంపొందించడమే లక్ష్యంగా... 150 రోజులు... 3500 కిలోమీటర్లు... 12 రాష్ట్రాలు... కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ను చేపట్టారని అన్నారు. రాహుల్ యాత్ర స్ఫూర్తి తోనే హాథ్ సే హాథ్ యాత్రను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి రాహుల్ పాదయాత్ర దోహద పడింది అని ప్రవీణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ లో ఎన్నో అవక తవకలు ఉన్నాయని, ధరణి పోర్టల్ తో రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న తరహాలో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఏక కాలంలో రూ. 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామని, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల సాయం చేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పించన్ రూ. 5000 ఇస్తామని, అధికారం లోకి వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని అన్నారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేల సాయం, భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ. 12 వేల సాయం అందిస్తామని ప్రవీణ్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ ఋణం తీర్చు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తో పాటుగా మాజీ పిసిసి సభ్యులు చిట్టంపల్లి అయిలయ్య, మాజీ మండల అధ్యక్షులు కేతిరి లక్ష్మా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సయ్యద్ భాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల రాజయ్య, పిడిషెట్టి కనుకయ్య, ఆర్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ రామ చంద్రం, చేవుల్ల బుచ్చయ్య, కొడ కండ్ల సుదర్శన్ రెడ్డి, ఆదరి రవీందర్, డబ్బా శంకర్, మహిళా నాయకురాలు కుల్ల కుంట్ల అమల, పి. గోపాల్ రావు, నేతుల సంపత్, అనపురం శ్రీనివాస్, రాయిషెట్టి వనేష్ , పూదరి రవి, బొల్లి భిక్షపతి, బొల్లం పల్లి ప్రకాష్, మాడుగుల గోపి, చంద్ర మౌళి, కొడ కండ్ల ప్రవీణ్, మాడు గుల చింటు, గుడికందుల రాజు, మౌలానా, మాడుగుల సంపత్, పోష వేన శ్రీశైలం, చెన్న వేన విద్యా సాగర్, మారుపాక గణేష్, పోగుల కుమార్, సయ్యద్ హుస్సేన్, ముజీబ్, దప్పు అజయ్, కనకం అంజి, కొమురయ్య, ఖాసిం, కరీం, శ్రీనివాస్, ధన లక్ష్మి, కమల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎం.పి.డి.ఒ. నల్ల రామకృష్ణయ్య దారుణ హత్యపై




### ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి

జనగామ జూన్ 19 (ప్రజామంటలు): రిటైర్డ్ ఎం.పి.డి.ఒ. నల్ల రామకృష్ణయ్య దారుణ హత్యపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని వారి కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు ఆర్థిక సాయం అందించాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఆర్టిఐ కార్యకర్త నల్ల రామ కృష్ణయ్య దారుణ హత్యను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి మోకూ కనక రెడ్డి అన్నారు.సోమవారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించగా ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో అధికారులు పాలకులు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల పక్షాన ఉండి ఆర్టిఐ కార్యకర్తగా సమాచారం సేకరించి పోరాడుతున్న రామకృష్ణయ్యను తన భూ కబ్జాలకు అక్రమాలకు అడ్డుగా ఉన్నాడని రామకృష్ణయ్యను పథకం ప్రకారం అదమార్చిన జడ్పి వైస్ చైర్మన్ గిరబాయిన భాగ్యలక్ష్మి భర్త గిరబోయిన అంజయ్యను, కృష్ణయ్య కుటుంబం ఆరోపిస్తున్న ఇతర అధికార పార్టీ నాయకుపై హత్య మరియు కుట్ర నేరం కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఇలాంటి కథనాలు జిల్లాలో పునరావతం కాకుండా చూడాలని జిల్లా రెవెన్యూ పోలీసు యంత్రాంగాన్ని సిపిఎం జనగామ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. గోపాల్ నగర్ లోని సర్వే నెంబర్ 174 లో ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇవ్వాలని రామకృష్ణయ్య అలాగే సిపిఎం పార్టీ గత అయిదారు సంవత్సరాలుగా అనేక పద్ధతుల్లో పోరాటం నిర్వహిస్తున్నారని సంవత్సర కాలం నుండి జిల్లా కలెక్టర్ దృష్టికి అదనపు రెవెన్యూ కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినప్పటికి సమస్యను పట్టించుకోకుండా కాలయాపన చేశారని, రెవెన్యూ అధికారుల అలసత్వం అధికార పార్టీకి కొమ్ము కాయడం వల్లనే ఈరోజు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడి పనిచేస్తున్న రామకృష్ణయ్య హత్యకు కారణమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రామకృష్ణయ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పేదలకు భూమి దక్కేవరకు దోషులకు కఠినంగా శిక్ష పడేంత వరకు కలిసుంటే సంఘాలను సంస్థలను ప్రతిపక్షాలను కలుపుకొని సిపిఎం పోరాటం కొనసాగిస్తుందని ఎంతటి త్యాగానికైనా సిద్ధమని వారు వివరించారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు బోడ నరేందర్, బచ్చన్నపేట సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నరేష్, నరసింహులు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దడిగ సందీప్, గిరిజన సంఘం జిల్లా నాయకులు అజ్మీర సురేష్ నాయక పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదినం..జనగామలో మహా అన్నదానం



జనగామ జూన్ 19 (ప్రజామంటలు): మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాలమేరకు జనగామ పట్టణ చౌరస్తా వద్ద జనగామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఆశయసారధి రాజీవ్ కలల వారధి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, త్యాగాల కుటుంబంలో పుట్టిన బిడ్డ కాబోయే బావి భారత ప్రధాని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన యోధుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ చెంచరపు శ్రీనివాసరెడ్డి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ జనగామ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణ స్వామి, జనగామ మండల అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు చింత కింది మల్లేష్, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మాజీద్ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు జాఫర్ షరీఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు రవి, పిట్టల రాజేష్ వేముల రాజు, రఘు ఠాకూర్, జనగామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ట కృష్ణ, కాముని శ్రీనివాస్, భైరగోని చంద్రం, జనగామ మండల ఎంపీటీసీ సలెంద్ర శ్రీనివాస్, జనగామ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, ఎన్ ఎస్యుఐ రాష్ట్ర నాయకురాలు చందన రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సర్వర్, జనగామ పట్టణ ఉపాధ్యక్షులు సుల్తాన్ గోవింద్ రెడ్డి, జనగామ యూత్ ఉపాధ్యక్షులు సౌడ మహేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ ఎండీ ఫయాజ్, మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ యాసరపు పరుశరాములు, ఓబీసీ నాయకులు నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు చింతకింది నరేష్, ఎండీ అజామ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల తనిఖీలు, ఫిట్ నెస్ లేకుంటే కఠినమైన చర్యలు




మెట్ పల్లి జూన్ 19 (ప్రజామంటలు): మెట్ పల్లి పట్టణంలోని రైల్వే బ్రిడ్జి దగ్గర రవాణాశాఖ అధికారులు స్కూల్ బస్సులను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని రెండు బస్సులను ఇతర వాహనాలను సీజ్ చేశారు 3 లక్షల ఫైన్ విధించారు ఆర్డీవో వినోద్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ సరైన ధృవపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను ఇతర వాహనాలను రోడ్ల పై నిలిపివేయకూడదు అని ఆర్డిఓ తెలిపారు. స్కూల్ బస్సులను సరైన ధ్రువపత్రాలు దగ్గర ఉంచుకొని బస్సులు నడపాలని సరైన ఫిట్ నెస్ లేకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు.

## 13వ వార్డు రేగుంటలో హరితహారం



మెట్పల్లిజూన్ 19 (ప్రజామంటలు): మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల భాగంగా హరితహారం కార్యక్రమం 13వ వార్డు రేగుంట వద్ద ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాణవేణి సుజాత సత్యనారాయణ మొక్కలు నాటి ప్రారంభించగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, మున్సిపల్ కౌన్సిలర్, కో ఆప్షన్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పారిశుద్ధ కార్మికులుపాల్గొనిఘనంగాహరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## తాను మరణించినా ఇద్దరు అంధులకు చూపునిచ్చిన పూజిత



హసన్ పర్తి జూన్ 19 (ప్రజామంటలు): మండలంలోని నాగారం గ్రామంలో నేత్రదాత పోరెడ్డి పూజితారెడ్డి (20) ఈ నెల 9 న బైకు ప్రమాదంలో అన్నా చెల్లెలు సుమిత్ రెడ్డి, పూజిత రెడ్డి మరణించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న వాళ్ళ అమ్మ సుజాత సమాజ హితం కోరి నేత్రదానం నకు అంగీకారించగా, అదే రోజు తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ అర్బన్ ఆధ్వర్యములో చెల్లెలి పూజితారెడ్డి కళ్లు దానం చేశారు. వీరి నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపునిచ్చి సజీవులైనారు. అన్న కళ్లు ఉపయోగ పడలేదు. సోమవారం వారి ఇంటి దగ్గర సంస్మరణ సభ తెలంగాణ నేత్ర శరీర అవయదాతల సంఘం వరంగల్ అర్బన్ జిల్లా పక్షాన నిర్వహించారు. నేత్రదాత తల్లి సుజాతను శాలువతో సన్మానించి, అభినందన పత్రం అందజేసారు. అవయవదానం పై అక్కడికి వచ్చిన బంధు మిత్రులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెల్లి ఉపేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కరేటీ శంకర్ రావు యాదవ్, అలయన్స్ క్లబ్ హనుమకొండ డిప్యూటీ గవర్నర్ బండి సాయి రెడ్డి, ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు న్యూట్రీషియన్ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం లోని గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రజా ప్రతినిధులచే డాక్టర్ హైమద్ పాషా న్యూట్రీషియన్ కిట్లు పంపిణీ చేయించారు. ఇందులో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న తంగడ నగేష్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, హాస్పటల్ సిబ్బంది, సి హెచ్ ఓ స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు అందరి సమక్షంలో న్యూట్రీషియన్ కిట్లు పంపిణీ చేసారు. ఈ కిట్ల ద్వారా గర్భిణీ స్త్రీలు వాళ్లకు పుట్టబోయే పాపను కూడా తల్లి పిల్ల క్షేమం కోసమేనని సీఎంఈపథకాన్నిప్రారంభించినట్లు ఎమ్మెల్యే సతీష్ బాబు తెలిపారు.

## జెఈఈ అడ్వాన్స్ 2003 లో తెలంగాణ గిరిజన బిడ్డల ప్రతిభ



హనుమకొండ జూన్ 19 (ప్రజామంటలు): జెఈఈ అడ్వాన్స్ 2003 లో పెద్దమ్మ గడ్డ లోని తెలంగాణ గిరిజన ప్రతిభ కళాశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు డి.గౌతమి 758వ ర్యాంకు, యమ్. ఐశ్వర్య 758 వ ర్యాంకు. నందిని 109 ర్యాంకు, పింకీ 1179 ర్యాంకు, బి. అంజలి 1302, జె వైష్ణవి 1511 వ ర్యాంకు సాధించి . ఐ ఐటి లో సీట్లు పొందడానికి అర్హత సాధించగా వారిని కలెక్టర్ సిక్త పట్నాయక్ సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ను అభినందించారు.

## హరితహారంలో చెట్లు నాటిన ఎమ్మెల్యే సతీష్ కుమార్



ఎల్కతుర్తి జూన్ 19 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలో వనవిహార్ లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సతీష్ బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, సింగల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బార్గుల రామారావు, రైల్వే బోర్డు మెంబర్ వెలుతురు స్వామి, హుస్నాబాద్ కాన్స్టెన్సీ యూత్ ఉపాధ్యక్షుడు గుడిశాల వినయ్ కుమార్, చిట్టి గౌడ్, యువకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలు, హరితోత్సవం



జగిత్యాలజూన్19(ప్రజామంటలు): జగిత్యాల రోటరీ పార్కులో మొక్కలు నాటిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , అడిషనల్ కలెక్టర్ బిఎస్లత, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయి, జిల్లా, ఆర్.టి.ఎ. మెంబర్ సుధాకర్ రావు, కమిషనర్ డా. నరేష్, డిఈ రాజేశ్వర్, ఏఓ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

### విదేశీ విద్యానిధి పథకం పేద రెడ్లకు అందాలి

### ఈడబ్ల్యూఎస్ పూర్తి స్థాయిలో అమలు కావాలి

### రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి

భీమదేవరపల్లి జూన్ 19 (ప్రజామంటలు): రెడ్ల సామాజిక వర్గం సంక్షేమం కోసం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం భీమదేవంపల్లి మండల రెడ్డి సంఘం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. రెడ్లకు రావలసిన హక్కులు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. విదేశీ విద్యానిధి పథకం పేద రెడ్ల పిల్లలకు అందేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలయేల కృషి చేస్తామని అన్నారు. జిల్లా నాయకులు అర్జున కిషన్ రెడ్డి, మట్ట రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షలకు పైగా ఉన్న రెడ్డి కులస్తులను ఆదుకునేందుకు రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో 18 మంది మాల్ ప్రాక్టీసు కింద బుక్

హనుమకొండ జూన్ 19 (ప్రజామంటలు): కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో నేడు జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో 18 మంది మాల్ ప్రాక్టీసు కింద బుక్ చేసినట్టు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ నరేందర్ తెలిపారు, వీరిలో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి 11 మంది, మర్రిపెడ ఆర్ జే ఆర్ ఏం డిగ్రీ కాలేజీ నుంచి ఒక్కరు, తొర్రూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఒక్కరు, తొర్రూర్ సమతా డిగ్రీ కాలేజీ నుంచి ఒక్కరు, ఖమ్మం ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ నుంచి ఒక్కరు, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఇద్దరు, చెర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి ఒక్కరు ఉన్నట్టు వారు తెలిపారు.

## లిటిల్ ఫ్లవర్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవం




కోరుట్ల టౌన్ జూన్ 19 (ప్రజా మంటలు) : కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్డులో లిటిల్ ఫ్లవర్ ప్లే స్కూల్ ను బీఆర్ఎస్ నాయకులు డా: కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా మారుతున్న పరిస్థితులను బట్టి పాఠశాల విద్య లో మార్పు తీసుకు రావాలని చిన్న పిల్లల మనోవికాసానికి ఆట, పాటలతో విద్య నేర్పడం అవసరం అని ప్లే స్కూల్స్ చిన్నపిల్లల మనోవికాసానికి దోహదపడుతాయని ఇలాంటి పాఠశాలలను ఆధునిక హంగులతో ఏర్పాటు చేస్తున్న యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ వైద్యులు డా :దిలీప్ రావు మాట్లాడుతూ కరోనా తర్వాత పిల్లల ఆలోచన విధానం లో చాలా మార్పు వచ్చిందని వారిలో మానసిక ఒత్తిడి లేకుండా ప్లే స్కూల్స్ ఉపయోగ పడుతాయని ఇలాంటి పాఠశాలల ను ప్రారభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డ మీది పవన్, బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, ఎల్ఎఫ్ఎస్ క రస్పాండెంట్ తుమ్మనా పెల్లి సత్య నారాయణ, తుమ్మనా పెల్లి ప్రకాష్ సిరికొండ గంగాధర్ మరియు తుమ్మనా పెల్లి మనోజ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ ఇందిరా భవన్ లో కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి మైనారిటీ కార్యదర్శి మోయిజొద్దిన్, మాజీ కౌన్సిలర్ వీర బత్తి నీ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు, రాజేష్, రియాజ్, నాగేంద్ర, అసిం సావన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత హరిత తెలంగాణ సాధన ప్రభుత్వ లక్ష్యం

### సంక్షేమ శాఖల మంత్రి ఈశ్వర్

### రామ కిష్టయ్య సంగన భట్ల.....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో పాటు హరితహారం కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని, లక్షలాది మొక్కలను నాటి పూర్తి పచ్చదనం కల్పించాలనేది సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ధర్మపురి మండలం నేరెళ్ల లో సోమవారం అటవీశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఈశ్వర్ అటవీ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచం అబ్బురపరిచే విధంగా తెలంగాణ రాష్ట్రంలో హరిత హారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రణాళికాబద్ధంగా, భావితరాల వారికి పర్యావరణ సంపదను అందించేందుకు ప్రవేశపెట్టి, ఇప్పటి వరకు 273 కోట్ల మొక్కలు అధికారుల కృషి, ప్రజల భాగస్వామ్యంతో నాటి సంరక్షించడం జరిగిందని తెలిపారు. మొక్కల సేకరణకు జిల్లాలో నర్సరీలను ఏర్పాటుచేయడం, అవసరమైన మొక్కలు పెంచడం జరిగి, ఆయా ప్రాంతాలలో పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతున్నదని తెలిపారు. భావితరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత హరిత తెలంగాణ సాధన కోసం ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పచ్చదనం పెంపొందించినప్పుడే వాతావరణంలో సమతుల్యత సాధ్యమయి మానవాళి మనుగడ సాధిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణం అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత మాట్లాడుతూ ఆ కాలంలో అశోకుడు చెట్లు నాటాడని మనం పుస్తకాల్లో చదివాం, కానీ రాష్ట్రంలో ని ప్రజలకు అవసరమైన పచ్చదనం అందించాలనే ముందు చూపుతో తెలంగాణ ముఖ్యమంత్రి హరితాహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి, 7.78 శాతం గ్రీనరీ కవరేజీ చేయడం జరిగిందన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 93 శాతం మొక్కలను సంరక్షించడం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, భావితరాల వారి జీవనానికి అవసరమైన వాయువు, నీరు అందించడానికి మొక్కల పెంపకం దోహద పడుతుందనీ అన్నారు. ప్రతీ గ్రామంలో నర్సరీలు ఏర్పాటు వేయడం, అవసరమైన మొక్కలు పెంచడం జరుగుతున్నాయని, గ్రీన్ ఆక్షన్ ప్లాన్ తో సుందరీకరణ పనులు చేపట్టడం, మొక్కలను సంరక్షించడం జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 409 పల్లె ప్రకృతి వనాలు, 90 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతాయని తెలిపారు. జిల్లాలో 13 ఎకరాలలో 10 బ్లాకుల్లో దశాబ్ది వనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అదే గ్రామంలో.... డీఎమ్యెఫ్టీ 5 లక్షల నిధులతో నిర్మించిన 2వ వైకుంఠ దామంను ప్రారంభించారు. 7లక్షల 60వేల డిఎమ్యెఫ్టీ నిధులతో నిర్మించిన మేదరి సంఘ భవనం ప్రారంభోత్సవం,40 లక్షల ఎస్డీఎఫ్, నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు శంకుస్థాపన తో పాటు సిడిపి 5 లక్షల నిధులతో ఎస్సి మాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, కలెక్టర్ యాస్మిన్ భాషా, కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఆర్డీవో మాధురి, జెడ్పీటీసీ అరుణ, ఎంపీపీ చిట్టిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, సర్పంచ్ వసుంధర సత్తయ్య, ఎంపీటీసీ రెడ్డవేని సత్యం, ఉప సర్పంచ్ శంకర్, ప్రజా ప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

కరీంనగర్జూన్19 (ప్రజామంటలు): దేశంలో ప్రజాస్వామ్యం బ్రతికుండాలని ప్రేమ, ఆప్యాయతలు పెరిగి వైశ్యామ్యాలు కుట్రలు కుతంత్రాలు పోవాలని భారత్ జోడోయాత్ర పేరుతో 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని బతికించడానికి చేసిన ప్రయత్నంలో రాహుల్ గాంధీ ని అభినందిస్తూ ఈరోజు ఘనంగా వారి జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ లో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ను పొన్నం ప్రభాకర్, నరేందర్ రెడ్డి లు కట్ చేసి, ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, ఖలీం ఆధ్వర్యంలో 46వ డివిజన్ చౌరస్తాలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో నాయకులు వైద్యుల అంజన్ కుమార్ ఎం.డి. తాజ్ పులి ఆంజనేయులు గౌడ్ పడాల రాహుల్ గౌడ్ శ్రావణ్ నాయక్ కొరివి అరుణ్ కుమార్ రహమతు హుస్సేన్ మడపుమోహన్ చర్ల పద్మ బోనాల శ్రీనివాస్ సయ్యద్ అఖిల్ కుర్ర పోచయ్య ఎస్ఏ మోసిన్ సిరాజు హుస్సేన్, మల్యాల సుజిత్ కుమార్, సలీముద్దీన్, బొబ్బిలి విక్టర్ గడ్డం విలాస్ రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షబానా మహమ్మద్, శకుంతల, పూరడి లత, మామిడి సత్యనారాయణ రెడ్డి, ఇన్నారెడ్డి, షహిన్షా, నేహాలు అహ్మద్, నెల్లి నరేష్, కామిడి రాంరెడ్డి, దన్నసింగ్, పోరండ్ల రమేష్, ఎండ చాంద్, రామిడి రాజిరెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, నవాజ్, ములుగు, ప్రకాష్, కమల్, నదీమ్, కుంభాల రాజకుమార్, వెతుకు కాంతయ్య, గంగుల దిలీప్, ఫిరోజ్ హసన్, ఎజ్రా, ములకల కవిత, హనీఫ్, జ్యోతి కవిత, శారద, దినకర్, మాలోతు మహాలక్ష్మి పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

### - హాజరైన రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి



### - మండల అధ్యక్ష, కార్యదర్శులుగా సుదర్శన్ రెడ్డి కృష్ణారెడ్డి

భీమదేవరపల్లి జూన్ 19 (ప్రజామంటలు) : భీమదేవరపల్లి మండల రెడ్డి సంఘం కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నాడు ముల్కనూరులోని ఎస్ ఆర్ కె స్కూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి జిల్లా నాయకులు అర్జున కిషన్ రెడ్డి, మట్ట రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా పెంటపూర్తి దివాకర్ రెడ్డి, అధ్యక్షులుగా కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొట్టే కృష్ణారెడ్డి, కోశాధికారిగా మార్పాటి శ్రీనివాస్ రెడ్డిలు ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఏనుగు ఈశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి రమణారెడ్డి, కొంగల రామచంద్రారెడ్డి, పెంటపూర్తి రణధీర్ రెడ్డి , చెప్యాల తిరుపతిరెడ్డి, జమ్మల భీమ్ రెడ్డిలు ఎంపిక అయ్యారు. సహాయ కార్యదర్శిలుగా మార్పాటి గురువారెడ్డి, గూడేల్లి తిరుమల్ రెడ్డి, జిమ్మల మల్లారెడ్డి, బొక్కల గోపాల్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఏనుగు సుధాకర్ రెడ్డి, కేతిరి రమణారెడ్డిలు ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నరాల తిరుపతిరెడ్డి, పెంటపూర్తి వీరారెడ్డి, కలకుంట్ల కొండల్ రెడ్డి, మార్పాటి బుచ్చిరెడ్డి, గుర్రాల భాస్కర్ రెడ్డి, లక్కిరెడ్డి నరసింహారెడ్డిలు ఎంపికయ్యారు. గౌరవ సలహాదారులుగా కేతీరి లక్ష్మారెడ్డి, రఘునాయకుల వెంకటరెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, గూడేల్లి రాజిరెడ్డి, మార్పాటి మహేందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సహాయ ఆచార్యుడికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



జగిత్యాల జూన్ 19 (ప్రజా మంటలు) : ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యుడిగా పని చేస్తున్న డా. పడాల తిరుపతికి జిల్లా స్థాయి ఉత్తమ సహాయ ఆచార్య అవార్డు వరించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని జూన్ 20న నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవ సందర్భంగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ పేర్కొన్నారు., విద్యారంగంలో గత 18 సం. లుగా సేవలందిస్తు,విద్యార్థుల పురోభివృద్ధికి తోడ్పడుతూ విద్య వ్యవస్థను బలోపేతం చేస్తూ, కళాశాలలో అత్యుత్తమ బోధన చేస్తూ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో ఉచిత లైన్ కోచింగ్ వృక్ష శాస్త్ర విభాగంలో అందిస్తూ విద్యార్థులను వివిధ విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించడంలో తోడ్పడ్డారు. జాతీయ సేవా పథకానికి ప్రోగ్రామ్ ఆఫీసర్గాఉంటూ,జగిత్యాల జిల్లానోడల్ఆఫీసర్గా సేవలందిస్తున్నారు.,ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల లో, కొండగట్టు చిన్న ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందించి, కోరుట్ల మం. మాదాపూర్ గ్రామానికి దగ్గరగా ఉన్న మల్లన్న పేట మల్లన్న జాతరలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ చేత అభినం దించబడ్డారు. మీరు స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హర్షం వ్యక్తం చేశారు. వీరు ప్రస్తుతం రాష్ట్రస్థాయి ఎన్నికల మాస్టర్ ట్రైనర్ గా స్థానిక జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష నియమించారు.

## తన ఇద్దరు కవల పిల్లలతో సహా మహిళా సూసైడ్..

- 8 వ ఫ్లోర్ నుంచి పిల్లల్ని తోసి, ఆపై తాను దూకి..
- బన్సీలాల్ పేట లో విషాదం
- భర్త టార్చర్ భరించలేక...ముగ్గురి బలవన్మరణం..



సికింద్రాబాద్, జూన్ 19 ( ప్రజామంటలు) : భర్త వేధింపులు భరించలేక ఓ మహిళ తన ఇద్దరు కవల పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బన్సీలాల్ పేట డివిజన్ జీవైఆర్ కాంపౌండ్ డబుల్ బెడ్రూమ్ కాంప్లెక్స్ లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు

ఉప్పల్ లో నివాసం ఉంటున్న సౌందర్య (26), గణేష్ దంపతులకు ఇద్దరు కవల పిల్లలు. ఒకటిన్నర సంవత్సరాల వయస్సు కలిగిన కూతురు నిత్య, కుమారుడు నిదర్శన్ ఉన్నారు. 3 ఏండ్ల క్రితం జరిగిన పెండ్లి సమయంలో అల్లుడు గంధం గణేశ్ కు రూ. 2లక్షల నగదు, 4 తులాల బంగారం, ఫర్నీచర్, తదితర సామాగ్రిని ఇచ్చారు. అయితే గత కొంత కాలంగా గణేశ్ తనకు మామ పేరున ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇల్లు, బంగారం కావాలని భార్యను నానా రకాలుగా టార్చర్ చేస్తున్నాడు. పలుసార్లు అత్త, మామ ల ముందే భార్యపై చేయిచేసుకున్నాడు. తరచూ గొడవలు జరుగుతున్నాయని భావించి ఇటీవల 20 రోజుల క్రితమే యాదగిరి గుట్టలోని 150 గజాల స్థలాన్ని మామ కొమురవెల్లి వేమన్న అల్లుడు గణేశ్ పేర రిజిస్ట్రేషన్ కూడ చేశాడు. అయినప్పటికీ తన బుద్ది మారని గణేశ్ భార్యను మరోసారి కొట్టడంతో 15 రోజుల క్రితం సౌందర్య, తన ఇద్దరు కవల పిల్లలతో సహా బన్సీలాల్ పేట డివిజన్ జీవైఆర్ డబుల్ బెడ్రూమ్ కాంప్లెక్స్ లోని రెండో ఫ్లోర్ లో ఉంటున్న తన ప్యారెంట్స్ వద్దకు వచ్చింది. సోమవారం ఉదయం అత్తారింటికి వచ్చిన గణేశ్ మరోసారి భార్యతో గొడవపడ్డారు. మద్యాహ్నం 2 గంటల సమయంలో ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయంలో సౌందర్య, తన ఇద్దరు కవల పిల్లలతో కలసి 8వ ఫ్లోర్ కు వెళ్ళింది. అక్కడి స్టేర్ కేస్ పక్కనుంచి కిందికి తన ఇద్దరు పిల్లలను పడవేసి, తర్వాత తాను దూకింది. దాంతో కింద పడిన ముగ్గురు తలలు పగిలి తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. పెద్ద శబ్దంతో అక్కడే కాంప్లెక్స్ కింద నున్న దుకాణాల దారులు ఆందోళన చెంది, తీరా చూడగా, ముగ్గురు రక్తపు మడుగులో కనిపించే సరికి షాక్ తిన్నారు. వెంటనే గాంధీనగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, డెడ్ బాడీలను గాంధీ మార్చురీకి తరలించారు. విషయం తెలసి రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ జీవైఆర్ కాంపౌండ్ కు వచ్చి ఘటన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. సౌందర్య తల్లిదండ్రులను ఓదార్చారు. జరిగిన సంఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు. నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని, బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. గాంధీ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని , నిందితుడు గణేశ్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ సంఘటన స్థానికంగా సంచలనం రేపింది.

### తన వలన ప్యారెంట్స్ ఇబ్బంది పడవద్దని...

మృతురాలు సౌందర్య కొమురవెల్లి వేమన్న, దుర్గమ్మ దంపతులకు నాల్గవ సంతానం. వీరికి మొత్తం నలుగురు కూతుళ్ళు. మొదటి కూతురు కాపురం బాగానే ఉండగా, మిగిలిన ముగ్గురు కూతుళ్ళ సంసారం గందరగోళంగా ఉందని స్థానికులు తెలిపారు. దాంతో తమ వలన తమ తల్లిదండ్రులు నిత్యం బాధపడుతున్నారని, తాను చస్తే, తన వాళ్ళకు ఇబ్బంది తప్పుతుందనే ఆలోచనతోనే సౌందర్య బలవన్మరణానికి ఒడిగట్టి ఉంటుందని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకొని వచ్చిన తోటి ముగ్గురు అక్కలు తల్లిదండ్రులు వేమన్న, దుర్గమ్మ లను దగ్గరికి తీసుకొని రోదించడం అందరిని కంటతడి పెట్టించింది. ఇలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండాలంటే, నిందితుడిని కఠినంగా శిక్షించాలని స్థానిక డబుల్ బెడ్రూమ్ కాంప్లెక్స్ కు చెందిన వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆన్లైన్ ఇన్స్పైర్ నామినేషన్ల కు ఆగస్టు 31 ఆఖరు



హనుమకొండ జూన్19 (ప్రజామంటలు) : వరంగల్ డీఈవో డి.వాసంతి 2023-24 సంవత్సరానికి ఇన్స్పైర్ మనక్ కు ప్రతీ పాఠశాల నుంచి 5 నామినేషన్లు పంపించాలని సూచించారు. ఇన్స్పైర్ అవార్డు స్కీమ్ ఈ మేనేజ్మెంట్ ద్వారా ఆన్లైన్ ఇన్స్పైర్ అవార్డు నామినేషన్లు ఆగస్టు 31 లోపు నమోదు చేసుకోవాలన్నారు. ఇన్స్పైర్ మనక్ అవార్డు కింద నమోదు చేసుకున్న ప్రతీ పాఠశాల %www.inspireawar ds-dst.gov.in% లింక్ ఉపయోగించి ఇ-మేనేజ్మెంట్ ఆఫ్ ఇన్స్పైర్ అవార్డు స్కీం వెబ్పోర్టల్లో ఆన్లైన్లో స్కూల్ అథారిటీ ద్వారా ప్రతి పాఠశాల నుంచి ఐదు ఉత్తమ ఆలోచనలు నామినేట్ చేయాలని వివరించారు. 6 నుంచి 10 వతరగతి విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే లక్ష్యంతో సైన్స్, టెక్నాలజీ మంత్రిత్వశాఖ ఈ ప్రోగ్రాం నిర్వహిస్తోందని తెలిపారు. పూర్తి వివరాల కుజిల్లాసైన్స్అధికారిడా.కట్లశ్రీనివాస్ ని సంప్రదించాలని సూచించారు.

## దేవాలయ భూమి ఆక్రమన ఆపండి



తరిగొప్పులజూన్19(ప్రజామంటలు): తరిగొప్పుల మార్కండేయ దేవాలయ భూమి ఆక్రమనకు గురికాకుండా కాపాడాలని పద్మశాలీయులు కోరుతున్నారు. మండలంలోని పద్మశాలి సంఘ గ్రామ అధ్యక్షుడు మచ్చ యాదయ్య మాట్లాడుతూ సుమారు 80 సంవత్సరాల క్రితం మా పూర్వీకులచే నిర్మించబడిన మార్కండేయ దేవాలయం అప్పటి నుండి దేవాలయానికి సంబంధించిన స్థలం సర్వేనెంబర్ 6 లోని 23 గుంటల భూమి దేవాలయం ఆధీనంలోనే ఉందని, ఈ భూమిని తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కొందరు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, ఆక్రమించే ప్రయత్నాన్ని నిలిపివేయించాలని తహసిల్దార్ హరిప్రసాద్ కు వినతి పత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్, సత్తయ్య, ఆలయ అర్చకుడు బిక్షపతి, తలకొక్కుల రవి, వెంకన్న, తిరుమలేష్, నరసింహులు, రాజు, శివ, సత్తయ్య, రమేష్, వెంకటేష్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఓజిలోనూ భారీ తారాగాణం

### సాహో లాంటి మరో కిచిడీ కావద్దని అభిమానుల సూచన




**భారీ** కాస్టింగ్.. భారీ బడ్జెట్లు.. భారీతనం నిండిన కాన్సెప్ట్ ఎంచుకుని సినిమాలు తీయడం సాహసంతో కూడుకున్న పనే. సవాళ్లు ఎన్నో ఎదురవుతాయి. స్క్రీన్ ప్లే పరంగా పాత్రల్ని మల చడంలో ఎక్కడ లోటుపాట్లు కనిపించినా అది సినిమాకి పెద్ద మైనస్ గా మారుతుంది. సాహో లాంటి భారీ యాక్షన్ అడ్వెంచర్ సినిమాని సాంకేతికంగా అత్యున్నత స్థాయిలో చూపించగలిగిన సుజీత్ .. ఆ చిత్రంలో ఒకరిని మించి ఒకరైన దిగ్గజనటుల్ని ఎంపిక చేసుకుని వారి పాత్రలకు పూర్తి స్థాయి ఔచిత్యాన్ని కల్పించడంలో సఫలం కాలేకపోయాడు. అందుకే సాహో ఒక కిచిడీగా మారిందని విమర్శలొచ్చాయి. ఇప్పుడు 'సాహో' తరహాలో పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీకి సుదీప్ భారీ కాస్టింగ్ని ఎంపిక చేసుకున్నాడు. జాతీయ ఉత్తమ నటుడు ప్రకాష్ రాజ్ – మేటి తమిళ నాయిక శ్రీయారెడ్డి .. మాస్టర్ ఫేమ్ అర్జున్ దాస్ లను కీలక పాత్రల్లోకి తీసుకోవడమే గాక.. ప్రధాన విలన్ గా ఇమ్రాన్ హష్మీని తీసుకున్నారు. సుజీత్ ఈ ప్రతిభావంతులైన నటులకు వారి స్థాయికి తగ్గ పాత్రలను ఆఫర్ చేయడమే గాక స్క్రీన్ స్పేస్ ని కూడా ఎక్కువగా ఇవ్వాల్సి ఉంటుంది. అంటే దీనర్థం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పాత్ర నిడివికి కూడా అది చెక్ పెట్టడమే. గొప్ప నటుల్ని ఎంపిక చేసుకున్నప్పుడు ప్రతి పాత్రధారికి సార్థకత అవసరం. అంటే వారికి తగిన స్క్రీన్ స్పేస్ ఇవ్వాలి. పాత్రను అంతే బలంగా తీర్చిదిద్దాలి. అతిథి పాత్రలా తీసి పారేస్తే అది ఆడియెన్ కి కనెక్ట్ కాదని గతంలో ప్రూవైంది . ఇకపోతే ఓజీలో పవన్ కల్యాణ్ పూర్తి లెంగ్తీ పాత్రలో కాదు కానీ ప్రభావవంతమైన పాత్రలో నటిస్తున్నాడని గుసగుస కూడా ఇప్పుడు వైరల్ అవుతోంది. ఏది ఏమైనా ఓజీపై పవన్ అభిమానులు సహా అందరిలోను భారీ అంచనాలున్నాయి. ఎక్కువ మంది ప్రధాన స్రవంతి నటీనటులను తీసుకున్నా ప్రతి పాత్రకు ప్రత్యేకతను ఆపాదించడంలో సుజీత్ ఫెయిలవ్వడనే ఆశిద్దాం. సాహోలో అన్ని పాత్రలు వస్తూ పోతూ ఉంటాయి.. ఓజీలో అలా కాకూడదన్న సూచనను స్వీకరిస్తాడనే అభిమానులు ఆశిస్తున్నారు. సుజీత్లో ప్రతిభకు కొదవేమీ లేదు. చిన్న పాటి లోపాల్ని సవరించుకుని ఈసారి సరైన బ్లాక్ బస్టర్ ని సాధించేందుకు అన్నివిధాలా కృషి చేస్తున్నాని అభిమానులు ఆశిస్తున్నారు.


# సంక్రాంతి బరికి సై అంటున్న బాలయ్య



**సూ**పర్ ఫాంలో ఉన్న నందమూరి బాలకృష్ణ ఆల్రెడీ అనీల్ రావిపుడితో చేస్తున్న భగవంత్ కేసరి దసరాకి రిలీజ్ ఫిక్స్ చేయగా ఆ సినిమా పూర్తి చేయకముందే వాల్తేరు వెరయ్య డైరెక్టర్ బాబీతో సినిమా ఫిక్స్ చేసుకున్నాడు. రీసెంట్ గా బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి ఒక పోస్టర్ రిలీజ్ చేశారు. అతనికి ప్రపంచ మొత్తం తెలుసు కానీ అతని గురించి ప్రపంచానికి తెలియదు అంటూ ఒక పెట్టెలో రకరకాల మారణాయుధాలు సిగరెట్ పెట్టె మ్యాన్షన్ హౌస్ ఫుల్ బాటిల్ ఉంచి సినిమా ప్రీ పోస్టర్ తోనే మాస్ ఫీస్ట్ అందించాడు బాబీ. ఒకప్పుడు రెగ్యులర్ మాస్ సినిమాలు చేసే బాలకృష్ణ ఇప్పుడు యువ దర్శకులతో కలిసి పనిచేస్తూ సరికొత్త కథలతో వస్తున్నారు. అనీల్ రావిపుడి భగవంత్ కేసరి లో కొత్త బాలయ్యని చూపిస్తాడని తెలుస్తుంది. ఇక ఈ సినిమా తర్వాత బాబీ సినిమా కూడా నెక్స్ లెవెల్ లో ఉండబోతుందని అర్థమవుతుంది.

# టాక్ ఎలా ఉన్నా..కలెక్షన్లు అదుర్స్

### ఆదిపురుష్ తొలిరోజే వందకోట్ల వసూళ్లు







**పా**న్ ఇండియా స్థాయిలో ప్రభాస్ క్రేజ్ ఎలా ఉందనేది చెప్పడానికి 'ఆదిపురుష్' సినిమా వసూళ్లు ఓ ఉదాహరణ. జయాపజయాలతో సంబంధం లేకుండా సగటు సినిమా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించగల సత్తా ఆయనకు ఉందని ఈ సినిమా మరోసారి ప్రూవ్ చేసింది. ఆదిపురుష్' సినిమా శుక్ర వారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అభిమానులకు నచ్చింది. విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన అనుకుంది. సోషల్ మీడియాలో సినిమా అసలు బాలేదని విపరీతమైన బ్యాడ్ టాక్ నడుస్తోంది. క్రిటిక్స్ రివ్యూలు, ఆడియన్స్ మౌత్ టాక్ వంటి అంశాలతో సంబంధం లేకుండా 'ఆదిపురుష్' మొదటి రోజు భారీ వసూళ్ళు రాబట్టింది. ప్రపంచవ్యాప్తంగా మొదటి రోజు వంద కోట్లకు పైగా వసూళ్ళు సాధించినట్టు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. వందకు ఎన్ని కోట్లు ఎక్కువ కలెక్ట్ చేసిందనేది అధికారికంగా అనౌన్స్ చేయనున్నారు. ఈ సినిమాతో ప్రభాస్ మరో రేర్ రికార్డ్ క్రియేట్ చేశారు. ఇప్పటి వరకు మొదటి రోజు వంద కోట్ల రూపాయల గ్రాస్ కలెక్ట్ చేసిన సినిమాలు ఆరు ఉన్నాయి. ఆ ఆరులో మూడు ప్రభాస్ సినిమాలే కావడం విశేషం.

అసలు, మొదటి రోజు వంద కోట్లు వసూ లు చేసిన మొదటి సినిమా 'బాహుబలి 2'. అది ప్రభాస్ సిని మాయే. ఆ తర్వాత 'సాహో'తో మరోసారి ఆయన ఆ రికార్డు అందుకున్నారు. 'బాహుబలి 2' తర్వాత దర్శక ధీరుడు రాజమౌళి తీసిన 'ఆర్ఆర్ఆర్ : రౌద్రం రణం రుధిరం' సైతం మొదటి రోజు వంద కోట్ల రూపాయల గ్రాస్ మార్క్ అందుకుంది. మూడు తెలుగు సినిమాలు ఈ రికార్డ్ క్రియేట్ చేశాక... కన్నడ రాక్ స్టార్ యశ్ సినిమా 'కెజియఫ్ 2', బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన హిందీ సినిమా 'పఠాన్' సైతం మొదటి రోజు వంద కోట్లు వసూలు చేశాయి. ఇప్పుడు 'ఆదిపురుష్' కూడా ఈ లిస్టులో చేరింది. ఆదిపురుష్' విడుదలకు ముందు సినిమా మీద విపరీతమైన బజ్ నెలకొంది. ఇది రామాయణం నేపథ్యంలో తీసిన సినిమా కావడంతో ప్రభాస్ అభిమానులతో పాటు రామ భక్తులు సైతం ఆసక్తి చూపించారు. అందువల్ల, ఫస్ట్ వీకెండ్ అడ్వాన్స్ బుకింగ్స్ జరిగాయి. సోషల్ మీడియాలో నెగిటివ్ టాక్ నేపథ్యంలో వీకెండ్ తర్వాత ఎలా ఉంటుందో చూడాలి.

# తదుపరి సినిమాపై నందినిరెడ్డి దృష్టి



### సిద్దు జొన్నలగడ్డతో సమంత జోడీ

టాలీవుడ్ లేడీ డైరెక్టర్ బి వి నందిని రెడ్డి రీసెంట్ గా వచ్చిన అన్నీ మంచి శకునములే సినిమాతో మరోసారి షాక్ ఇచ్చింది. స్వప్న సినిమాస్ బ్యానర్లో భారీ బడ్జెట్ తో తెరకెక్కిన సినిమా ప్రేక్షకులను మెప్పించడం లో విఫలమైంది. నందిని రెడ్డి ఈ సినిమా కోసం పడిన కష్టం అంతా కూడా వృధా అయ్యింది. సంతోష్ శోభన్ ఖాతాలో మరో ఫెయిల్యూర్ చేరింది. మాళవిక నాయర్ ఎంత మంచి పర్ఫార్మర్ అయినా ఆమె బ్యాడ్ లక్ కొనసాగుతుంది. మొత్తంగా అన్నీ మంచి శకునములే సినిమా భారీ లాస్ తెచ్చిపెట్టింది.2019లో వచ్చిన ఓ బేబీ సినిమాతో నందిని రెడ్డి హిట్ అందుకోగా నాలుగేళ్ల తర్వాత తీసిన అన్నీ మంచి శకునములే మాత్రం నిరాశ పరచింది. సిద్ధు జొన్నలగడ్డ సమంత లీడ్ రోల్ లో రాబోతున్న తదుపరి సినిమాకు ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. అయితే అనీ మంచి శకునములే ఇచ్చిన షాక్ వల్ల నందిని రెడ్డి సమంత సినిమా కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలుస్తుంది. సమంతతో ఆల్రెడీ జబర్దస్త్ ఓ బేబీ రెండు సినిమాలు చేయగా అందులో జబర్దస్త్ ఫ్లాప్ అయినా ఓ బేబీ సినిమా హిట్ అయ్యింది. సినిమాల కన్నా నందిని రెడ్డి సమంతల ఫ్రెండ్ షిప్ నెక్స్ లెవెల్ లో ఉంటుంది. శాకుంతలంతో కూడా సమంత ప్రేక్షకులను నిరాశపరచింది.

ఆ సినిమా ఫెయిల్యూర్ ఊహించలేని సమంత మరోసారి కెరీర్ డైలమాలో పడేలా చేసుకుంది. విజయ్తో చేస్తున్న ఖుషి సినిమా ఎంత సక్సెస్ అయినా అది రౌడీ హీరో ఖాతాలోకే వెళ్తుంది. అందుకే నందిని రెడ్డి సినిమా పై స్పెషల్ ఫోకస్ చేస్తుంది సమంత. నందిని రెడ్డి కూడా ఈసారి సినిమా విషయంలో చాలా జాగ్రత్త తీసుకుంటున్నట్టు తెలుస్తుంది. డీజే టిల్లుతో సూపర్ హిట్ అందుకున్న సిద్ధు జొన్నలగడ్డ వరుస క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్నాడు. ఆల్రెడీ మెగాస్టార్ చిరంజీవితో కూడా కలిసి స్క్రీన్ షేర్ చేసుకునేందుకు రెడీ అయిన సిద్ధు సమంతతో జత కట్టడం విశేషం. యువ హీరో తో సమంత ఈ వెరైటీ కాంబో ఆడియన్స్ కి ఎలాంటి ట్రీట్ అందిస్తారో చూడాలి.

# చిరుతో సినిమాకు గోపీచంద్ యత్నాలు



2010లో డాన్ శీను సినిమాతో డైరెక్టర్ గా మొదటి సినిమానే హిట్ అందుకున్న గోపీచంద్ మలినేని తన 13 ఏళ్ల కెరీర్ లో 7 సినిమాలను మాత్రమే చేశాడు. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన వీరసింహారెడ్డితో స్టార్ డైరెక్టర్ గా క్రేజ్ తెచ్చుకున్నాడు గోపీచంద్ మలినేని. అంతకుముందు మాస్ మహారాజ్ రవితేజతో క్రాక్ తో సూపర్ హిట్ అందుకున్న గోపీచంద్ మలినేని వీర సింహా రెడ్డితో కూడా హిట్ మేనియా కొనసాగించాడు. రవితేజతో 3 సినిమాలు వెంకటేష్ తో ఒక రీమేక్ సినిమా చేసిన గోపీచంద్. బాలకృష్ణని డైరెక్ట్ చేసిన విధానం మాస్ ఫ్యాన్స్ని మెప్పించింది. బాలయ్యని బోయపాటి శ్రీను రేంజ్ లో చూపించాడని గోపీచంద్ మలినేనిని ప్రశంసించారు. అయితే వీర సింహా రెడ్డి లాంటి హిట్ అందుకున్న గోపీచంద్ తన నెక్స్ సినిమా విషయంలో క్లారిటీ రాలేదు. ఈసారి తీస్తే స్టార్ హీరోతోనే సినిమా చేయాలని ప్లానింగ్ లో ఉన్న గోపీచంద్ హీరోలంతా బిజీగా ఉండటం వల్ల ఎవరితో సినిమా చేయాలా అన్న కన్ ఫ్యూజన్ లో ఉన్నారని తెలుస్తుంది. మరోసారి క్రాక్ కాంబో రిపీట్ అవుతుందన్న వార్తలు వచ్చినా రవితేజ తో అయినా కూడా నెక్స్ ఇయర్ దాకా వెయిట్ చేయక తప్పదని తెలుస్తుంది. ఈ గ్యాప్ లో మెగా మేనల్లుడు సాయి తేజ్ తో సినిమా ప్లానింగ్ ఉందని టాక్. ఓ పక్క వాల్తేరు వీరయ్య సినిమా తీసిన బాబీ బాలకృష్ణతో సినిమా ఫిక్స్ చేసుకున్నారు. కానీ గోపీచంద్ మలినేనికి మాత్రం ఏ సినిమా ఫైనల్ కాలేదు. బాబీ ఎలాగు బాలయ్యతో ఫిక్స్ అయ్యాడు కాబట్టి గోపీచంద్ వెళ్లి చిరంజీవిని కలిసి సినిమా ఓకే చేస్తే బాగుంటుందని ఫ్యాన్స్ కోరుతున్నారు. అంతకుముందు ఇంటర్వ్యూలో కూడా చిరంజీవితో సినిమాపై తను చాలా ఆసక్తిగా ఉన్నానని కూడా గోపీచంద్ చెప్పాడు. మరి గోపీచంద్ మార్క్ మాస్ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి సినిమా చేస్తే మాత్రం మెగా ఫ్యాన్స్ కి మాస్ ట్రీట్ పక్కా అని చెప్పొచ్చు. ప్రస్తుతం చిరంజీవి భోళా శంకర్ సినిమా పూర్తి చేసే పనిలో ఉన్నాడు.

ఈ సినిమా తర్వాత బింబిసార దర్శకుడు వశిష్ట.. సోగ్గాడే చిన్ని నాయనా దర్శకుడు కళ్యాణ్ కృష్ణ తో సినిమాలు చేయాలని చూస్తున్నారు. వీరితో పాటుగా గోపీచంద్ మలినేని కూడా చిరుని మెప్పించే కథ రాస్తే మాత్రం మెగా ఛాన్స్ దక్కించుకున్నట్టే.




# రోహిత్కు రెస్ట్ ఇచ్చే ఛాన్స్

### రహానెకు కెప్టెన్సీ అవకాశం




న్యూఢిల్లీ,జూన్18 : వచ్చే నెలలో భారత జట్టు కరీబియన్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్లో భారత టెస్టు లేదా పరిమిత ఓవర్ల ఫార్మాట్కు రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ దూరమయ్యే అవకాశం ఉంది. ఒకవేళ టెస్టులకు విశ్రాంతినిస్తే అతడి స్థానంలో జట్టు పగ్గాలు అజింక్యా రహానెకు అందించే ఆలోచనలో సెలెక్టర్లు ఉన్నట్టు సమాచారం. ఇటీవలి వరల్డ్ టెస్టు చాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో భారత జట్టు చిత్తుగా ఓడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కెప్టెన్ రోహిత్పై విమర్శలు వెల్లువెత్తాయి. కెప్టెన్సీ సరిగ్గా లేకపోవడంతో పాటు బ్యాటర్గానూ విఫలమవడం జట్టు విజయావకాశాలపై ప్రభావం చూపింది. వచ్చే నెల 12 నుంచి వెస్టిండీస్తో భారత జట్టు రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. 'విండీస్ పర్యటనలో కొంతభాగమైనా కెప్టెన్ రోహిత్కు విశ్రాంతినివ్వాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. ఆసీ?సతో టెస్టు సిరీస్, ఐపీఎల్ ఆతర్వాత డబ్ల్యూటీసీ ఇలా అతను వరుసగా క్రికెట్ ఆడుతున్నాడు. దీంతో అలసటగా కనిపిస్తున్నాడు. ఈ కారణంగా విండీస్తో జరిగే టెస్టు లేదా పరిమిత ఓవర్ల సిరీస్లకు రెస్ట్ ఇచ్చే ఆలోచన ఉంది. అయితే రోహిత్తో చర్చించాకే సెలెక్టర్లు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. డబ్ల్యూటీసీ్ ÷నైల్ ముగిశాక టీమిండియా ఆటగాళ్లకు నెల రోజులపాటు ఎలాంటి క్రికెట్ లేకుండా విశ్రాంతి దొరకడం దశాబ్ద కాలంలో ఇదే మొదటిసారి కావడం విశేషం. దీంతో వీరంతా తిరిగి పుంజుకునేందుకు సమయం దొరికినట్టయింది. రోహిత్కు మాత్రం మరింత అదనపు రెస్ట్ ఇవ్వనున్నారు. మరోవైపు బలహీన విండీస్ జట్టుపై యువ ఆటగాళ్లను బరిలోకి దించి వారిని పరీక్షించే అవకాశం కూడా లేకపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నెట్ ఫ్లిక్స్‌లో ఎక్స్‌ట్రాక్షన్ 2



**క్రిష్** హేమ్స్ వర్త్ మెయిన్ లీడ్ లో నటించిన ఎక్స్ ట్రాక్షన్ మూవీ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. మొదటి పార్ట్ ఇండియన్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించారు. అందులో రణదీప్ హుడా కూడా కీలక పాత్రలో నటించాడు. దానికి కొనసాగింపుగా ఇప్పుడు ఎక్స్ట్రాక్షన్ 2 నెట్ ఫ్లిక్స్లో తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చింది. నెట్ ఫ్లిక్స్ క్రేజీ మూవీస్ లో ఇది కూడా ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీకి మంచి ఆదరణ ఉంది. ఎక్స్ ట్రాక్షన్ 2 మూవీ కొనసాగింపులో హీరో క్రిష్ హేమ్స్ వర్త్ టైలర్ రేక్ గా తిరిగి వస్తాడో. ఇక మాఫియా నుంచి తన ఫ్యామిలీని కాపాడుకోవడానికి పోరాటం మొదలు పెడతాడు. ఇద్దరు జార్జియన్ గ్యాంగ్ స్టార్లలో ఒకడు జైల్లో ఉంటే ఎలాన్ లు వేస్తూ ఉంటాడు. వాటిని బయట ఉన్న వ్యక్తి అమలు చేస్తూ ఘోరాలు చేస్తూ ఉంటారు. అతని గ్యాంగ్ బారిన పడిన తన కుటుంబాన్ని కాపాడుకోవ డానికి టేలర్ రేక్ పోరాటం స్టార్ట్ చేయడంతో ఈ కథ నడుస్తుంది. మొదటి సినిమాతో పోల్చుకుంటే ఎక్స్ ట్రాక్షన్ 2 అంత గొప్ప కథ అయితే కాదు. రొటీన్ కథనే సినిమాకి రైటర్ జో రుస్సో అందించాడు. అయితే దానిని ఎఫెక్టివ్ యాక్షన్ సీక్వెన్స్తో ఆవిష్కరించడం కాస్తా ఆకట్టుకునే విధంగా ఉంది. ముఖ్యంగా సినిమాలో చాలా యాక్షన్ సీక్వెన్స్ గూస్ బాంబ్స్ క్రియేట్ చేసే విధంగా ఉంటాయి. ఇక హీరోగా చేసిన క్రిష్ హేమ్స్ వర్త్ తన పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ తో మరోసారి ఆకట్టుకున్నాడు. అలాగే మిగిలిన పాత్రధారులు కూడా వారి పరిధిలో అద్భుతంగానే నటించారు. ఆదిపురుష్ సినిమాకి ఎవరేజ్ టాక్ వచ్చిన నేపథ్యంలో ఇండియన్ మార్కెట్ లో కూడా ఆ చిత్రానికి మల్టీప్లెక్స్ లో ఆదరణ పెరగొచ్చు. ఇక ఒటీటీలో ఈ వారం ఎక్స్ ట్రాక్షన్ 2 కొంత వరకు హాలీవుడ్ మూవీస్ ఇష్టపడే వారికి ఎంట్టంన్ చేయనుంది.

# ఫుట్‌బాల్ జెర్సీతో గిల్




న్యూఢిల్లీ,జూన్18 : టీమిండియా ఓపెనర్ శుభ్మన్ గిల్ ప్రస్తుత ఫామ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అయితే.. ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్లో మాత్రం ఫ్యాన్స్ను గిల్ తీవ్రంగా నిరాశ పరిచాడు. ఫైనల్ తర్వాత అతను తన ఫేవరెట్ ఫుట్బాల్ క్లబ్కు వెళ్లాడు. లిగ్ 1 క్లబ్ పారిస్ సెయింట్ జర్మనీ ఆటగాళ్లను కలిశాడు. ఈ సందర్భంగా.. గిల్ పేరు, అతడి టీమిండియా జెర్సీ నంబర్ 7 ముద్రించి ఉన్న జెర్సీని క్లబ్ యాజమాన్యం అతడికి జ్ఞాపకంగా అందించారు. ఫుట్బాల్ జెర్సీ పట్టుకుని ఉన్న గిల్ ఫొటోను ఆ క్లబ్ తన ట్విట్టర్ ఖాతాలో పెట్టింది. ఫొటోకు.. 'నమస్తే దోస్తులు.. భారత ఫేవరెట్ క్రికెటర్, పీఎస్జీ క్లబ్ అభిమాని శుభ్మన్ గిల్ పార్క్ డెస్ ప్రిన్సెస్లో ఉన్నాడు' క్యాప్షన్ రాసుకొచ్చింది. ఈ ట్వీట్పై గిల్ స్పందించాడు. 'అందరికీ హాయ్. నేను శుభ్మన్ గిల్. పీఎస్జీ క్లబ్ను కలిసే అవకాశం కల్పించినందుకు అందరికీ ధన్యవాదాలు' అని ట్వీట్ చేశాడు. ఎఫ్ఏ కప్ ఫైనల్ మ్యాచ్ చూసిన గిల్ ఆ తర్వాత మాంచెస్టర్ సిటీ క్లబ్ ప్లేయర్స్ను కలిశాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com